
ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU.. Telugu Daily
https://www.eenaatitelugodu.com
సంపుటి-1 | సంచిక - 9 | మంగళవారం 7 అక్టోబర్ 2025 | పేజీలు - 10 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Nellore, chittoor, Tirupati




# విదేశీ విద్యకై చేయూత

- విదేశాలలో చదవాలనుకునే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త..
- విదేశాలలో గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్ చేయాలనుకునే వారి కోసం చంద్రబాబు కీలక నిర్ణయం
- పావలా వడ్డీకే రుణాలిచ్చి విదేశీ విద్యాభ్యాసానికి తోడ్పాటు...



**అమరావతి, అక్టోబర్ 6 :** ఆంధ్రప్రదేశ్‌లోని విద్యార్థులకు సీఎం నారా చంద్రబాబు నాయుడు తీపి కబురందించారు. ఇప్పటికే విద్యార్థుల కోసం తల్లికి వందనం పథకం, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్లు, స్కాలర్ షిప్స్ వంటివి ఏపీ ప్రభుత్వం అమలు చేస్తున్న విషయం విదితమే.. వాటితో పాటు విదేశాల్లో చదువుకోవాలనుకునే విద్యార్థుల కోసం చంద్రబాబు ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. విదేశాల్లో గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదవాలనుకునే విద్యార్థులకు పావలా వడ్డీకే రుణాలు ఇవ్వాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. సోమవారం సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ, దివ్యాంగ సంక్షేమంపై మంత్రులు, ఉన్నతా ధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా విదేశాల్లో చదువు కోవాలనుకునే విద్యార్థులకు బ్యాంకులు పావలా వడ్డీకే రుణాలు ఇచ్చేలా కొత్త పథకాన్ని రూపొందించాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఎంతమంది విద్యార్థులైనా, ఎలాంటి పరిమితి లేకుండా, చదువుకునే వీలుండేలా ఈ పథకాన్ని రూపొందించాలని స్పష్టం చేశారు. అలాగే దేశంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు అయిన ఐఐటీ, ఐఐఎం, నీట్ వంటి వాటిలో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే విద్యార్థులకు కూడా ఈ పథకం వర్తింపచేయాలని చంద్రబాబు ఆదేశించారు. మరోవైపు ఇలాంటి

మిగతా 2లో

## ఉద్యోగుల జీవితాలతో
# బాబు చెలగాటం

- ఉద్యోగులకు అరచేతిలో వైకుంఠం చూపిన చంద్రబాబు
- కేవలం ప్రకటనలు గుప్పిస్తారూ.. ఉసూరుమనిపిస్తారు..
- ఉద్యోగులను నడిరోడ్డుపైకి ఈడుస్తున్న పాపం మీదే...
- ప్రజలపై, ఉద్యోగులపై చంద్రబాబుకున్నది కపట ప్రేమ..
- నమ్మించి వెన్నుపోటు పొడవడం బాబుకు అలవాటే..
- మేనిఫెస్టోలో ఒక్కటీ నెరవేర్చని కూటమి ప్రభుత్వం..
- ట్విట్టర్ వేదికగా మాజీ సిఎం జగన్ ఆగ్రహం..



**తాడేపల్లి, అక్టోబర్ 6 :** ఉద్యోగులను చంద్రబాబు మోసం చేశారంటూ వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తన హయాంలో అమలు చేసిన కార్యక్రమాలు, చంద్రబాబు మేనిఫెస్టోని చూపుతూ ట్వీట్ చేశారు. "చంద్రబాబూ.. ఎన్నికలకు ముందు మీరు ఉద్యోగస్తులకు ఇచ్చిన హామీలు ఏమిటి? ఇప్పుడు మీరు చేస్తున్నదేమిటి? తీపి తీపి మాటలతో అరచేతిలో వారికి వైకుంఠం చూపి, తీరా ఇప్పుడు వారిని మోసం చేస్తారా?. నడిరోడ్డుమీద నిలబెడతారా?.. ఇందుకేనా మీరు అధికారంలోకి వచ్చింది?" అంటూ వైఎస్ జగన్ నిలదీశారు. "మంత్రివర్గ సమావేశం జరిగిన ప్రతిసారి, ఉద్యోగస్తులకు ఇచ్చిన హామీల అమలు గురించి, వారికి చెల్లించాల్సిన బకాయిల గురించి మీ నుంచి ప్రకటన వస్తుందని వాళ్లు ఆశగా ఎదురుచూడడం, చివరకు

మిగతా 2లో

- పారిశుద్ధ్య కార్మికులే నిజమైన దేశభక్తులు
- స్వచ్ఛత కోరుకునే ప్రతి ఒక్కరూ సేవకులే..
- స్వచ్ఛతా అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు


2లో

## కీలక కేసుల్లో గోపాలగౌడ తీర్పులు
# చారిత్రాత్మకం

- మట్టివాసన తెలిసిన రైతుబిడ్డ జస్టిస్ గోపాలగౌడ
- వృత్తి జీవితాన్ని కార్మికులకు, కర్షకులకు అంకితం
- చింతామణిలో గౌడ పుస్తకావిష్కరణలో పవన్‌కళ్యాణ్


వివరాలు 2లో

# పారిశ్రామికవేత్తలతో నారాలోకేష్

- టాటాగ్రూపు ఛైర్మెన్ చంద్రశేఖరన్‌తో భేటీ
- టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవానికి ఆహ్వానం
- రూఫ్‌టాప్ సోలార్ అభివృద్ధిలో కలసి రావాలని వినతి..
- మరిన్ని పెట్టుబడులు పెట్టాలని విజ్ఞప్తి


వివరాలు 2లో

# ఎస్వీ వర్సిటీకి బాంబు బెదిరింపు

- చంద్రబాబు పర్యటన నేపథ్యంలో పోలీసుల అప్రమత్తం
- డాగ్ స్క్వాడ్‌తో ముమ్మర గాలింపు.. తనిఖీలు..

2లో



## కురుపాం ఘటనపై
# ప్రభుత్వమే బాధ్యత వహించాలి

- ఒక్కో కుటుంబానికి రూ 50లక్షలు పరిహారం ఇవ్వాలి..

పిసిసి అధ్యక్షురాలు షర్మిల


2లో

# ఉద్యోగుల జీవితాలతో బాబు చెలగాటం

(మొదటి పేజీ (తరువాయి))

ఉసూరు మనిపించడం మీకు అలవాటుగా మారింది. కేబినెట్ సమావేశాల్లో మీ శ్రద్ధ అంతా భూ పందేరం మీద తప్ప, ప్రజల మీద, ఉద్యోగస్తుల మీద కాదు. అప్పుడైనా, ఇప్పుడైనా, ఎప్పుడైనా ప్రజలమీద, ఉద్యోగస్తుల మీద మీకున్నది కపట ప్రేమే. వారిని నమ్మించి వెన్నుపోటు పొడవటం, మీకు అలవాటే. మీరుపెట్టే బాధలు భరించలేక ఇప్పుడు వారంతా రోడ్డుమీదకు వస్తున్నారు. చంద్రబాబూ.. మీరు అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు అవుతోంది. ఉద్యోగులకు మీరిచ్చిన హామీలు ఏమిటో ఒక్కసారి మీ మేనిఫెస్టో చూడండి. అందులో ఒక్కటైనా నెరవేర్చారా?" అంటూ వైఎస్ జగన్ ప్రశ్నించారు. ..అధికారంలోకి వచ్చిన వెంటనే ఐఆర్ అన్నారు. మరి ఇచ్చారా? మెరుగైన పీర్‌సీ అంటూ ఊదరగొట్టారు. మరి పీఆర్‌సీ సంగతి ఏమైంది?. మేం అధికారంలోకి వచ్చిన వారంరోజుల్లోనే ఉద్యోగులకు ఐఆర్ పకటించాం. అంతేకాకుండా మా హయాంలోనే మేం పీఆర్‌సీ వేసి, దానికి ఛైర్మన్నుకూడా నియమిస్తే, మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత, ఐఆర్ ఇవ్వకపోవడం ఒక మోసమైతే, ఉద్యోగులకు జీతాలు పెంచాల్సి వస్తుందని ఉద్దేశ పూర్వకంగా పీఆర్‌సీ ఛైర్మెన్ని వెళ్లగొట్టారు. ఆ తర్వాత కొత్తగా ఎవ్వరినీ నియమించకుండా ఉద్యోగస్తులకు తీరని అన్యాయం చేస్తున్నారు. న్యాయంగా, ధర్మంగా వారికి పెరగాల్సిన జీతాలను కావాలనే ఆపుతున్నారు. ఉద్యోగస్తులకు ఇచ్చే అలవెన్స్ పేమెంట్స్ను పెంచుతామంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఇప్పుడు దానిగురించి ప్రస్తావించడంలేదు. ఇప్పటిదాకా ఇవ్వాల్సిన 4డీఏలు మొత్తం పెండింగ్. దసరా పండుగకు డీఏలు క్లియర్ అవుతాయని ఉద్యోగస్తులందరూ ఎంతో ఎదురు చూశారు. ఇప్పుడు దీపావళి పండుగ కూడా వస్తోంది. కాని, ఇచ్చే ఆలోచన మీకున్నట్టు అనిపించడం లేదు. "లను పునఃసమీక్షించి ఆమోదయోగ్యమైన పరిష్కారం అంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పారు. కాని, మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కసారైనా దీనిమీద రివ్యూచేశారా?మా ప్రభుత్వ హయాంలో సీపీఎస్ కు గొప్ప ప్రత్యామ్నాయంగా ఉద్యోగులకోసం జీపీఎస్ తీసుకు వచ్చాం. ఇప్పుడు అదే విధానంలోకి కేంద్ర ప్రభుత్వం సహా పలు రాష్ట్రాలు వెళ్తున్నాయి. మీరు.. ఓపిఎస్ ను తీసుకువస్తామన్నారు. మాకంటే గొప్పగా చేస్తామన్నారు. కాని ఏమీ చేయకపోగా, ఉద్యోగస్తులను త్రిశంకు స్వర్గంలోకి నెట్టారు. మిమ్మల్ని నమ్మిన పాపానికి వారు తీవ్రంగా నష్టపోతున్నా, మీలో ఏ మాత్రం చలనం లేదు...ఉద్యోగస్తులకు ఇవ్వాల్సిన పీఆర్‌సీ బకాయిలు, పెండింగ్ డీఏలు, జీపీఎఫ్ మెడికల్ రీయింబర్స్మెంట్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సరెండర్ లీవ్స్ లేదా ఎన్ క్యాష్ మెంట్ లీవులు... వీటి కింద దాదాపు రూ.31వేల కోట్ల బకాయిలు పెట్టారు. తమకు రావాల్సినవాటికోసం ఉద్యోగస్తులు ఎదురుచూస్తున్నా ఒక్కపైసా కూడా ఇవ్వకపోవడంతో, వారంతా నరకయాతన అనుభవిస్తున్నారు...ప్రతినెలా ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు ఏ తేదీన జీతాలు, పెన్షన్లు ఇస్తారో తెలియడం లేదు. ప్రతినెలా జీతాలకోసం ఎదురుచూడాల్సిన దుస్థితి. కరోనా వల్ల తలెత్తిన ఆర్థిక సంక్షోభాల సమయంలోనూ మేం ఉద్యోగులకు జీతాలు సకాలంలోనే ఇవ్వగలిగాం. ఆరోజు మాపై మీరు తప్పుడు ప్రచారాలు చేశారు. ఇవాళ అలాంటి దారుణమైన పరిస్థితులు లేకపోయినా జీతాలు ఇవ్వలేకపోతున్నారు. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలను వర్తింప చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పటికీదాన్ని అమలు చేయడంలేదు.మీరు అధికారంలోకి రాగానే వాలంటీర్లకు ఇచ్చే జీతాలు రూ.5వేల నుంచి రూ. 10వేలకు పెంచుతామంటూ హామీ ఇచ్చి, కుట్రపన్ని, వారి పొట్టకొట్టి, ఇప్పుడు రోడ్డుమీద పడేశారు. గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులకూ మేలు చేస్తాం అని, వారినీ ఇప్పుడు రోడ్డు ఎక్కేలా చేశారు.



విలేజ్ క్లినిక్కులూ, పీహెచ్సీలు మొత్తంగా ప్రభుత్వ ఆస్పత్రులన్నింటినీ నిర్వీర్యం చేశారు. జీరో వేకెన్సీతో ప్రజలకు తోడుగా ఉండే వైద్య శాఖను రోడ్డున పడేశారు.మా ప్రభుత్వ హయాంలో ఇచ్చిన మాట ప్రకారం ఆర్టీసీలో పనిచేస్తున్న దాదాపు 52 వేల మందిని ప్రభుత్వ ఉద్యోగులుగా రెగ్యులరైజ్ చేశాం. ఇతర శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ను కూడా మొదలుపెట్టాం. అర్హులైన 10,117 మందిని గుర్తించాం. వీరిలో 3,400 మందికి అపాయింట్ మెంట్ ఆర్డర్లు కూడా మా హయాంలోనే ఇచ్చాం. మిగిలిన వారికి అన్ని ప్రక్రియలు ముగిసినా కూడా ఇప్పటి వరకు అపాయింట్ మెంట్లు ఇవ్వకుండా, వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు.

# విదేశీ విద్యకై చేయూత

(మొదటి పేజీ (తరువాయి))



విద్యార్థులకు నాలుగు శాతం వడ్డీకి బ్యాంకు రుణాలు అందిస్తారు. దానికి ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుందని చంద్రబాబు చెప్పారు. 14 ఏళ్లలో రుణాన్ని చెల్లించుకునే వెసులుబాటు ఇస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. అలాగే రాష్ట్రంలోని బీసీ విద్యార్థుల కోసం రెండు చోట్ల ఐఐటీ, నీట్ కోచింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.మరోవైపు రాష్ట్రంలో ఉన్న హాస్టళ్లపైనా చంద్రబాబు చర్చించారు. అన్ని హాస్టళ్లను రెసిడెన్షియల్ స్కూల్స్‌గా మార్చే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ విషయంపై సమగ్ర నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు. ప్రతీ పేద విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే తమ ప్రభుత్వం ప్రాధాన్యమన్న చంద్రబాబు.. ఇందుకోసం అధికారులు కృషి చేయాలని చెప్పారు.హాస్టళ్లను రెసిడెన్షియల్ స్కూల్స్‌గా అప్‌గ్రేడ్ చేయడం వలన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని అభిప్రాయపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లలో సౌకర్యాలు కల్పించాలని.. మౌలిక వసతులు మెరుగుపరచాలన్నారు. ఈ హాస్టల్స్‌లలో ఏవైనా మరమ్మతులు ఉంటే ఏడాదిలోపు పూర్తి చేయాలన్నారు. గురుకులాల్లో పరిశుభ్రమైన పరిస్థితులు ఉండాలని.. విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు.

# ఎస్వీ వర్సిటీకి బాంబు బెదిరింపు

**తిరుపతి,అక్టోబర్ 6 :** తిరుపతి నగరంలో మరోసారి బాంబు బెదిరింపు వ్యవహారం కలకలం రేపింది. సిఎం చంద్రబాబు మంగళవారం తిరుపతి పర్యటన నేపథ్యంలో బెదిరింపులు రావడంతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. తిరుపతి ఎస్వీ వ్యవసాయ వర్సిటీకి బాంబు బెదిరింపు ఈ-మెయిల్ వచ్చింది. వర్సిటీ దగ్గర సీఎం చంద్రబాబు పర్యటన కోసం హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. హెలిప్యాడ్ దగ్గర ఐఈడీ బాంబులు పెట్టినట్టు ఈ-మెయిల్ వచ్చింది. దీంతో వెంటనే అప్రమత్తమైన అధికారులు హెలిప్యాడ్ పరిసరాల్లో బాంబు స్క్వాడ్, పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. మరోవైపు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే గతంలోనూ తిరుపతి నగరానికి బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చిన విషయం తెలిసిందే. నాలుగు చోట్ల ఆర్డీఎక్స్ పేలుడు పదార్థాలు పేలనున్నాయి.. అంటూ టీటీడీ డోనార్ సెల్‌కు మెయిల్స్ వచ్చాయి. మెయిల్‌తో బాంబు డిస్పోజల్, డాగ్ స్క్వాడ్లతో తిరుపతితోపాటు తిరుమలనూ అధికారులు జల్లెడ పట్టారు. తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు, అనుమానాస్పద వస్తువులు దొరకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా, అప్పుడు కూడా.. సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఈ బాంబు బెదిరింపులు రావడం గమనార్హం. అసలు బెదిరింపులకు ఎవరు పాల్పడుతున్నారు ..ఎందుకు పాల్పడుతున్నారు..? ఈ బెదిరింపుల వెనక రాజకీయ లేదా వ్యక్తిగత కుట్రలు ఉన్నాయా..? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. తాజా బెదిరింపుల నేపథ్యంలో తిరుపతిలో భద్రతను మరింత పెంచారు.

# కీలకకేసుల్లో గోపాల గౌడ తీర్పులు చారిత్రాత్మకం

**బెంగళూరు, అక్టోబర్ 6 :** సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాలగౌడ మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. డబ్బు కోసం కాకుండా సగటు ప్రజలకు న్యాయం చేసేందుకు గోపాలగౌడ వచ్చారని ఉద్ఘాటించారు. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని ప్రశంసించారు. ఎన్నో కీలక కేసుల్లో గోపాలగౌడ ఇచ్చిన తీర్పులు చారిత్రాత్మకమని ఉద్ఘాటించారు. సోమవారం కర్ణాటక రాష్ట్రంలోని చింతామణిలో పవన్ కల్యాణ్ పర్యటించారు. గోపాల గౌడ 75వ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. గోపాలగౌడ రాసిన పుస్తకాన్ని పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. పవన్‌ని చూడటానికి అభిమానులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య, ప్రసిద్ధ కవి కుప్పలి వెంకటప్పను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ...పదవిలో ఉన్నప్పుడు ఎలా ఉండాలి, పదవి తర్వాత ఎవరి కోసం జీవించాలో గోపాలగౌడ ప్రత్యక్ష నిదర్శనమని కొనియాడారు. భూ సేకరణ చట్టంతో ఇబ్బందులు పడే వారి పక్షాన గోపాలగౌడ నిలిచారని ప్రశంసించారు. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలు చేసినా ఎదురు నిలిచారని చెప్పు కొచ్చారు. జనసేన చేపట్టిన పోరాటాల్లో గౌపాలగౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు పవన్ కల్యాణ్. 'రాజ్యాంగాన్ని కాపాడే విషయంలో గోపాలగౌడ యువ న్యాయవాదాలకు దిశానిర్దేశర చేశారు. రైతులు, పర్యావరణం అనే అంశాలు నన్ను గోపాలగౌడకు దగ్గర చేసింది. మన బిడ్డల భవిష్యత్తు కోసం రాజకీయాలు చేయాలని నమ్మారు. నేను గతంలో ఓడిపోయిన సమయంలో వెన్నుతట్టి ధైర్యం చెప్పారు. కులం, సామాజిక కట్టుబాట్లను దాటి దేశ ప్రయోజనాల కోసం ముందుకెళ్లాలని గోపాలగౌడ చెప్పారు. పెన్నా పరివాహక ప్రాంతం విస్తారంగా చెరువులు ఉన్నా... ఇప్పుడు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నాం. కోలార్, చిక్ బల్లాపూర్ ప్రాంతాల్లో ఇప్పుడు నీటిసమస్య ఉంది. ఈ సమస్యని పరిష్కరించడానికి ఏపీ నుంచి సహకారం అందిస్తాం. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని.. ఎన్నో కీలక కేసుల్లో ఆయన ఇచ్చిన తీర్పులు చరిత్రాత్మకమని గుర్తుచేశారు. భూ సేకరణ చట్టంతో ఇబ్బందులు పడేవారి పక్షాన నిలిచారని.. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడినా అడ్డుకున్నారని తెలిపారు. జనసేన చేపట్టిన పోరాటాల్లో జస్టిస్ గోపాల గౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయని.. 2019లో తాను



ఓడిపోయిన సమయంలో వెన్నుతట్టి ధైర్యం చెప్పారని గుర్తు చేసుకున్నారు.
కర్ణాటకలోని మూడు జిల్లాల్లో నీటి సమస్య ఉందని చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబుతో మాట్లాడి పవన్ కల్యాణ్ ఈ సమస్య పరిష్కరించాలని కోరారు .న్యాయరంగంలో గోపాలగౌడ గొప్ప వ్యక్తి.. ఆయన పుట్టినరోజు వేడుకలకు రావటం సంతోషాన్ని ఇచ్చింది. కర్ణాటకలో చాలా తెలుగు కుటుంబాలు నివశిస్తున్నాయి. సంస్కృతి -సంప్రదాయాల విషయంలో రెండు రాష్ట్రాల మధ్య సంబంధం ఉంది. ఏనుగుల గుంపులని కట్టడి చేసేందుకు కుంకీ ఏనుగులని కర్ణాటక ఇచ్చింది. ఏపీలో పంటపొలాలు నాశనం కాకుండా కర్ణాటక ప్రభుత్వం సహకరించింది. శ్రీశైలం దేవస్థానానికి వచ్చే కర్ణాటక భక్తులకు సౌకర్యాల విషయంలో సానుకూలంగా ఉన్నాం' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# కురుపాం ఘటనపై ప్రభుత్వమే బాధ్యత వహించాలి



**విజయవాడ,అక్టోబర్ 6 :** కురుపాం గిరిజన గురుకులంలో కలుషిత నీరు తాగి ఇద్దరు విద్యార్థినులు మరణించిన ఘటనపై ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు షర్మిల ఓ ప్రకటన విడుదల చేశారు. పాలనా వైఫల్యంతో ముక్కు పచ్చలారని బిడ్డలను కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. 128 మంది గిరిజన బిడ్డలు ఆస్పత్రుల పాలయ్యారంటే ఇది పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యమేనని విమర్శించారు. చనిపోయిన బిడ్డల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. గిరిజన బిడ్డల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలని కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ?గిరిజన బిడ్డలు ఏం తింటున్నారో చూసే పర్యవేక్షణ ఈ ప్రభుత్వానికి అసలే లేదని విమర్శించారు. సంక్షేమ బడుల్లో తాగేందుకు గుక్కెడు మంచినీళ్లు కూడా లభించడం లేదని చెప్పు కొచ్చారు. గిరిజన బిడ్డల కడుపునకు బుక్కెడు అన్నం పెట్టడం లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి గిరిజన బిడ్డల సంక్షేమం పట్టదా అని ప్రశ్నించారు వైఎస్ షర్మిల.అత్యవసర వార్డుల్లో చికిత్స పొందుతున్న బిడ్డలకు మెరుగైన వైద్యం అందేలా యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ ఘటన మరోచోట పునరావృతం కాకుండా ఉన్నత స్థాయి కమిటీ వేసి విచారణ జరుపాలని కోరారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని రోగాలపై నెట్టి తప్పుకుందామని చూస్తే ఊరుకునేది లేదని చెప్పుకొచ్చారు. గిరిజన బిడ్డలపై కూటమి ప్రభుత్వానికి అంత చిన్నచూపు ఎందుకని ప్రశ్నించారు. అవి వసతి గృహాలు కాదని.. సమస్యలకు లోగిళ్లని విమర్శించారు. ?గురుకులాల పేరు చెబితేనే బిడ్డలు వణుకుతున్నారంటే అక్కడ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతోందని షర్మిల విమర్శించారు.

# పారిశ్రామికవేత్తలతో మంత్రి నారా లోకేష్ భేటీ

**ముంబయి,అక్టోబర్ 6 :** విశాఖ సిఐఐ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించడంతో పాటు, పెట్టుబడులను ఆకర్శించే లక్ష్యంతో ఎపి ఐటి శాఖ మంత్రి లోకేశ్ ముంబైలో పర్యటించారు. ఈ క్రమంలో టాటా గ్రూపు ఛైర్మన్ చంద్రశేఖరన్‌తో నారా లోకేశ్ భేటీ అయ్యారు. విశాఖపట్నంలో త్వరలో నిర్వహించ నున్న టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని టాటా గ్రూపు ప్రతినిధులను ఆహ్వానించారు. అలాగే, ఏపీలో జరుగుతోన్న అభివృద్ధిలో టాటా గ్రూపు భాగస్వామ్యం కావాలని, అన్ని రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈవీల ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, రూఫ్‌టాప్ సోలార్ అభివృద్ధిలో కలిసి పనిచేయాలని, సెల్, మాడ్యూల్ తయారీ యూనిట్ ఏర్పాటును పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖలో టాటా ఎలక్సీ సెంటర్ ఏర్పాటు చేయాలని, పలు రంగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు ఏర్పాటు ఈ సందర్భంగా కోరారు. శ్రీసిటీలో ఈవీ భాగాలు తయారీ యూనిట్లు స్థాపించాలని కోరారు. భూమి, ప్లగ్ అండ్ ప్లే ఇన్‌ఫ్రాస్టక్చర్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, ప్రత్యేక ప్రోత్సాహకాలను సైతం ఇస్తుందని భరోసా ఇచ్చారు.శ్రీసిటీలో ఇంజినీరింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కూడా మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో ఉత్పత్తి యూనిట్లు ప్రారంభించాలని కోరిన ఆయన.. టాటా ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో ఓఎస్ఏటీ ఏర్పాటు చేయాలని కూడా కోరారు. ముంబయిలో జరిగిన ఈ భేటీలో టాటా పవర్ రెన్యూవబుల్స్ సీఈవో సంజయ్ కుమార్ బంగా, ఇండియా హోటల్స్ ఎండీ పునీత్ ఛత్వాల్, టాటా ఎలక్సి సీఈవో మనోజ్ రాఘవన్, టాటా ఆటో కాంప్ సీఈవో మనోజ్ కోల్హాత్కర్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సీఈవో సుకరన్ సింగ్, టాటా ఎలక్ట్రానిక్స్ ఎండీ రణధీర్ ఠాకూర్, టాటా కెమికల్స్ ఎండీ ఆర్.ముకుందన్, టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సీఈవో వినాయక్ పాయ్, ఎస్టీ



టెలీమీడియా గ్లోబల్ డేటా సెంటర్స్ సీఈవో బిమల్ ఖండేల్వాల్ పాల్గొన్నారు. అలాగే, గ్లోబల్ రియల్ ఎస్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్లాట్‌ఫాం ఈఎస్‌ఆర్ గ్రూప్ ఇండియా ఇన్వెస్టిమెంట్స్ అధిపతి సాదత్ షా, డైరెక్టర్ (లీజింగ్) ప్రకృత్ మెహతాతోనూ మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ముంబయిలోని తాజ్ ల్యాండ్స్ హోటల్‌లో జరిగిన ఈ భేటీలో ఏపీ సముద్ర ఎగుమతుల కోసం కంటైనర్ స్టేషన్లు, గిడ్డంగుల నిర్మాణం, పోర్టు ఆధారిత లాజిస్టిక్స్‌లో పెట్టుబడులు పెట్టాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# పారిశుధ్య కార్మికులే నిజమైన దేశ భక్తులు... సిఎం చంద్రబాబు

## స్వచ్ఛత కోరుకునే ప్రతిఒక్కరూ సేవకులే.. ఆ కార్మికులు లేకపోతే స్వచ్ఛ ఉద్యమం లేదు.. అట్టహాసంగా స్వచ్ఛతా అవార్డుల ప్రదానం

**విజయవాడ,అక్టోబర్ 6 :** స్వచ్ఛత కోరుకునే ప్రతిఒక్కరూ సేవకులని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పరిశుభ్రతకు నిత్యం శ్రమించే పారిశుధ్య కార్మికులే నిజమైన దేశభక్తులని ఆయన తెలిపారు. స్వచ్ఛతను గాంధీజీ దైవంతో పోల్చారని గుర్తు చేశారు. పారిశుధ్య కార్మికుల్ని ఎప్పుడూ చిన్నచూపు చూడొద్దని విజ్ఞప్తి చేశారు. పారిశుధ్య కార్మికులు లేకపోతే స్వచ్ఛ ఉద్యమం లేదు, స్వచ్ఛ ఆరోగ్యం లేదని చంద్రబాబు నొక్కిచెప్పారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో స్వచ్ఛతా అవార్డుల ప్రదానం కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ స్వచ్ఛతను పాటించడంలో అగ్రస్థానంలో ఉన్న మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలకు అవార్డులు ప్రదానం చేశారు చంద్రబాబు. 69 రాష్ట్రస్థాయి, 1,257 జిల్లాస్థాయి విజేతలకు అవార్డులు అందించారు. మున్సిపాల్టీలు, కార్పొరేషన్లు, పరిశ్రమలు, స్కూళ్లు, ఆస్పత్రులు, స్వచ్ఛాంధ్ర సంస్థలు, పారిశుద్ధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లకు అవార్డులు ఇచ్చారు. మొత్తంగా 21 కేటగిరిల్లో స్వచ్ఛతా అవార్డులను ప్రభుత్వం ప్రదానం చేసింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు.. పరిశుభ్రంగా ఉంటే మనం ఆ పరిసర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఉండదని చంద్రబాబు పేర్కొన్నారు. కానీ కార్మికులు మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంటారని చెప్పారు. అందుకే వారంటే తనకు చాలా గౌరవమని స్పష్టం చేశారు. అనంతరం చంద్రబాబు వారికి చేతులెత్తి నమస్కారం చేశారు. మొదటిసారి తాను ముఖ్యమంత్రి అయినప్పుడు పచ్చదనం పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామని గుర్తు చేశారు.గతేడాది అక్టోబర్ 2కు రాష్ట్రంలో 85 లక్షల టన్నుల లెగసీ వేస్ట్ పేరుకుపోయి ఉందని గుర్తుచేశారు. ఏం చేస్తారో తెలియదు.. కానీ వచ్చే అక్టోబర్ 2కు మాత్రం చెత్త పూర్తిగా ఎత్తేయాల్సిందే.. ఎలా ఊడుస్తారో ఊడ్చుకోమన్నానని చెప్పినట్లు చంద్రబాబు గుర్తుచేశారు. దృఢ సంకల్పంతో పనిచేసిన నారాయణకు అభినందనలు అంటూ.. ప్రశంసలు కురిపించారు. ఈ అక్టోబర్ 2 కంటే 15 రోజుల ముందుగానే మంత్రి నారాయణ ఆధ్వర్యంలో 85 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ చెత్తను విజయవంతంగా తొలగించారని సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, కొలుసు పార్థసారథి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి, పీసీబీ ఛైర్మన్ కృష్ణయ్య, పలువురు ఉన్నతాధికారులు, తదితరులు హాజరయ్యారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. స్వచ్ఛాంధ్ర లక్ష్యాల్లో ఉత్తమ పనితీరు కనపరిచిన సంస్థలు, వ్యక్తులు, ప్రభుత్వ శాఖలకు విజయవాడలో స్వచ్ఛాంధ్ర అవార్డుల కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రస్థాయి నుంచి గ్రామ స్థాయి వరకూ స్వచ్ఛతను పాటించటంలో అగ్రస్థానంలో ఉన్న మున్సిపాలిటీలు, గ్రామ పంచాయితీలకు సీఎం అవార్డులు ప్రదానం చేశారు. 21 కేటగిరీల్లో రాష్ట్రస్థాయిలో 69 అవార్డులు, జిల్లా స్థాయిలో 1,257 అవార్డులు విజేతలకు అందించారు. స్వచ్ఛ మున్సిపాల్టీలు, స్వచ్ఛ గ్రామ పంచాయతీలు, స్వచ్ఛ స్కూల్స్, స్వచ్ఛ ఆసుపత్రులు, స్వచ్ఛ కార్యాలయాలు, స్వచ్ఛ రైతు బజార్లు, స్వచ్ఛ బస్ స్టేషన్లు, స్వచ్ఛ పరిశ్రమల కేటగిరీల్లో అవార్డులు ఇచ్చారు.స్వచ్ఛ ఆంధ్ర అవార్డులకు గానూ రాష్ట్ర స్థాయిలో 6 మున్సిపాలిటీలు, 6 గ్రామ పంచాయతీలు అవార్డులు అందుకున్నాయి. మంగళగిరి -తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, తాడిపత్రి, బొబ్బిలి, పలమనేరు, ఆత్మకూరు, కుప్పం మున్సిపాలిటీలు సీఎం చేతుల మీదుగా అవార్డులు పొందాయి. స్వచ్ఛ గ్రామ




పంచాయితీలుగా ఎంపికైన అనకాపల్లి జిల్లా చౌడువాడ, ప్రకాశం జిల్లా ఆర్ఎల్ పురం, కోనసీమలోని లోల్ల, కృష్ణా జిల్లాలోని చల్లపల్లి, కడప జిల్లాలోని చెన్నూరు, చిత్తూరు జిల్లాలోని కనమకులప్లలె సీఎం చేతుల మీదుగా అవార్డులు అందుకున్నాయి. స్వచ్ఛతకు పెద్దపీట వేసిన పారిశుద్ధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు, స్వయం సహాయక సంఘాలకు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు అవార్డులు అందించారు.


మాట్లాడుతున్న అసిస్టెంట్ కమిషనర్ అమర్నాథ్ రెడ్డి

# జీఎస్టీపై అవగాహన సదస్సు

**పెద్దపప్పూరు, అక్టోబర్ 6:**
జీఎస్టీపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవడంతో పాటు తోటి వారికి వివరించాలని జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ అమర్నాథ్ రెడ్డి అన్నారు. సోమవారం పెద్దపప్పూరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జీఎస్టీపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ రామనాథరెడ్డి మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు వల్ల ఏఏ వస్తువులపై ఎలాంటి తగ్గింపుల ఉంటాయన్న విషయాన్ని క్షుణ్ణంగా వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ అవగాహన సదస్సులో మీకు వివరించిన అంశాలను ఇతరులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్, ఎంఈఓ రవికుమార్ , కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ శంకర్ ప్రసాద్

# యాడికి పంచాయతీకి స్వచ్ఛ ఆంధ్ర అవార్డు

**యాడికి, అక్టోబర్ 6 :**
యాడికి మేజర్ పంచాయతీ స్వచ్ఛ ఆంధ్ర అవార్డుకు ఎంపికైంది. సోమవారం అనంతపురంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ. ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, డిపిఓ నాగరాజు నాయుడు. ఆర్డీవో మల్లోల. సీఈవో శివశంకర్ నుంచి స్వచ్ఛ యాడికి గ్రామ మేజర్ పంచాయతీ అవార్డును డిప్యూటీ ఎంపీడీవో. ఇంచార్జ్ ఈవో శశికళ. సర్పంచ్ పండు అనురాధ
అందుకున్నారు. మొక్కల పెంపకం, శుభ్రత, పరిశుభ్రత , చెత్త కుండీల సద్వినియోగం, ప్రజల ఆరోగ్య స్థితిగతులపై ఎప్పటికప్పుడు అవగాహన సదస్సులు అనంతరం వాటిని అమలుపరిచే తీరు , తదితర వాటిని అధికారులు ప్రజాప్రతినిధులు విజయవంతంగా నిర్వర్తిస్తున్నందుకు ఇటీవల కేంద్ర బృందం యాడికి మండలంలో పర్యటించింది. అందులో యాడికి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , పలు అంగన్వాడీ కేంద్రాలు , చెత్తతో సంపద తయారీ కేంద్రాలను. మురికి కాలువ పరిశుభ్రత. రోడ్డుపై మురికి నీరు పరిశుభ్రత. చెత్త నుండి తయారు చేయు సంపద కేంద్రంలో రంగు రంగుల పూల చెట్లు. పండ్లు కూరగాయలు ఆకుకూరలు తదితర చెట్లను వేసి పచ్చతనంతో చెత్త నుండి సంపద తయారు కేంద్రాలు ఓ పార్కు లాగా చేయడం వాటి అన్నిటిని పరిశీలించింది.. వీటితోపాటు ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో కూడా వారి పరిశీలనలో వీటిని అంకితభావంతో ఉత్తమంగా నిర్వహిస్తున్నట్లు తేలింది.

కేంద్ర బృందం ఇచ్చిన పలు అంశాలను పరిశీలించిన జిల్లా అధికారులు యాడికి పంచాయతీని స్వచ్ఛ ఆంధ్రగా ప్రకటించినట్లు డిప్యూటీ ఎంపీటీవో శశికళ తెలిపారు. అనంతపురం నందు సోమవారం ఈ అవార్డు అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ ఆర్డిఓ మలోల డిపిఓ నాగరాజు నాయుడు చేతులమీదుగా డిప్యూటిక్ ఎంపీటీవో. ఇంచార్జ్ ఈవో శశికళకు. యాడికి గ్రామ మేజర్ పంచాయితీ సర్పంచ్ పండు అనురాధ అందుకోవడం విశేషం . గ్రామ నాయకులు ప్రజలు అధికారులు సచివాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బంది అందరి సహకరించడంతో యాడికి గ్రామ మేజర్ పంచాయతీలకు స్వచ్ఛ యాడికి మేజర్ పంచాయతీ అవార్డు రావడం చాలా సంతోషమని యాడికి గ్రామ పంచాయతీ ప్రజలకు సచివాల కార్యదర్శులు. సిబ్బందికి. పంచాయతీ సిబ్బంది అందరికీ డిపిటిక్ ఎంపీటీవో. ఇంచార్జ్ ఈవో శశికళ. సర్పంచ్ పండు అనురాధ ధన్యవాదాలు తెలిపారు


జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ. డిపిఓ. ఆర్డిఓ. సీఈవో నుంచి అవార్డు అందుకుంటున్న డిప్యూటీ ఎంపీడీవో. ఇంచార్జ్ ఈవో శశికళ. సర్పంచ్ పండు అనురాధ


డిపిఓ నాగరాజు నాయుడు చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న డిప్యూటిక్ ఎంపీటీవో ఇన్చార్ ఈవో శశికళ. సర్పంచ్ పండు అనురాధ


అగాపే ఆశ్రమానికి ఫ్రిడ్జ్ అందిస్తున్న దృశ్యం

# అగాపే ఆశ్రమానికి ఫ్రిడ్జ్ వితరణ

**యాడికి, అక్టోబర్ 6 :**
యాడికి మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో గత కొంతకాలం నుంచి ఫ్రిడ్జ్ కావాలని ఎదురు చూస్తున్నారు. అలాంటి సమయంలో దాతలు ముందుకు వచ్చి 35 వేల రూపాయలు ఖర్చుపెట్టి ఫ్రిడ్జ్ ఇవ్వడం జరిగింది. ఫౌండర్ ప్రసాద్ మాట్లాడుతూ అగాపే ఆశ్రమంలో కాయగూరలు, ఆకుకూరలు, పండ్లు, పెరుగు నిల్వ చేసుకోవడానికి ఫ్రిజ్ లేక ఎన్నోసార్లు పాడవడం ద్వారా ఇబ్బంది పడ్డాము. మేము తేవాలని ఎన్నోసార్లు అనుకున్నాం. కానీ ఆర్థికంగా ఇబ్బందిగా ఉండటం వలన తేలేకపోయాం. ఇలాంటి తరుణంలో దాతలు ముందుకు వచ్చి ఈ విధంగా మా ఆశ్రమానికి ఫ్రిడ్జ్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉదని ఆశ్రమంలో ఉన్నవారు కృతజ్ఞతలు తెలిపారు.


కీర్తనలు ఆలపిస్తున్న భక్తులు

# వైభవోపేతంగా శ్రీ అనంతేశ్వర స్వామి కళ్యాణం

**అనంతపురం కల్చరల్, అక్టోబర్ 6:**
నగరంలో శ్రీ అనంతేశ్వర స్వామి కళ్యాణం వైభవోపేతంగా నిర్వహించారు. అనంతేశ్వరి స్వామివారికి పంచామృత , ఏకవార రుద్రాభిషేకం పుష్పార్చన, అనంతరం కళ్యాణం నిర్వహించారు. మహా మంగళహారతి అన్నప్రసాద వినియోగం చేశారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులందరూ పాల్గొన్నారు


## పలు జిల్లాలకు వర్షసూచన

**అమరావతి, అక్టోబర్ 6:**
ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో రేపు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, కృష్ణ, %చీ=%, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో వర్షాలు పడనున్నాయి. అలాగే ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోనూ పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా.

# శ్రీరంగపురం వద్ద రోడ్డు ప్రమాదం

## నిర్మాణంలో ఉన్న కల్వర్టును ఢీకొన్న లారీ.. డ్రైవర్ శంకర్ పరిస్థితి విషమం...

**బెళుగుప్ప, అక్టోబర్ 6:**
బెళుగుప్ప మండలం పరిధిలోని శ్రీరంగాపురం - బూదివర్తి గ్రామాల మధ్య శ్రీరంగాపురం సమీపంలో నిర్మాణంలో ఉన్న కల్వర్టును సోమవారం రాత్రి లారీ ఢీకొన్న సంఘటనలో డ్రైవర్ శంకర్ తీవ్ర గాయాలతో పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఎస్ఐ శివ, గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు అందించిన వివరాల మేరకు మండలం పరిధిలోని బూదివర్తి గ్రామానికి చెందిన బోయ శంకర్ గత కొన్నేళ్లుగా లారీ డ్రైవర్ గా పనిచేస్తూ వివిధ ప్రాంతాలలో ఉండేవాడని, సోమవారం రాత్రి స్వగ్రామమైన బూదివర్తికి లారీ తో వచ్చి కుటుంబ సభ్యులను కలిసి, తిరుగు ప్రయాణంలో శ్రీరంగాపురం గ్రామ సమీపంలో నిర్మాణంలో ఉన్న కల్వర్టును లారీ ఢీకొన్నది. ఈ ప్రమాద సంఘటనలో డ్రైవర్ శంకర్ కు తీవ్ర గాయాలై పరిస్థితి విషమంగా ఉంది. సంఘటన తెలిసిన వెంటనే గ్రామస్తులు, ఎస్సై శివ తన సిబ్బందితో వెంటనే ఘటన స్థలానికి చేరుకుని గ్రామస్తుల సహాయంతో లారీ క్యాబిన్లో ఇరుక్కుపోయిన డ్రైవర్ శంకర్ ను బయటకు తీసి 108 వాహనంలో కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ముఖ్యంగా కల్వర్టు నిర్మాణం వద్ద సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ కానీ ఎటువంటి ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదని, దాంతోనే ఈ రోడ్డు ప్రమాదం జరిగిందని గ్రామస్తులు పేర్కొంటున్నారు.


శ్రీరంగాపురం వద్ద నిర్మాణంలో ఉన్న కల్వర్టును లారీ ఢీకొన్న ఘటనలో తీవ్రంగా గాయపడిన డ్రైవర్ శంకర్, నుజ్జునుజైన లారీ ముందు భాగం

# అభివృద్ధి, సంక్షేమం ఎమ్మెల్యే గుమ్మనూరు లక్ష్యం

## సి.సి.రోడ్డు, కల్వర్టు పరిశీలిన .. టిడిపి నాయకులు..

**పామిడి, అక్టోబర్ 6:**
అభివృద్ధి సంక్షేమమే తమకు ముఖ్యమని ప్రకటిస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పట్టణాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని పి.కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కత్రిమల ప్రభాకరచౌదరి, పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ జింకల సంజీవకుమార్ కొనియాడారు. పట్టణంలోని 5వ వార్డు పాఠశాల వద్ద గ్రామపంచాయతీ 14వ ఆర్థిక సంఘం నిధులతో పూర్తి చేసిన సి.సి.రోడ్డు, కల్వర్టు పనులను సోమవారం టిడిపి నాయకులు పరిశీలించారు. పామిడిని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ అనేక అభివృద్ధి పనులను చేపడుతుండటం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈకార్యక్రమంలో నగరపంచాయతీ మాజీ కౌన్సిలర్ చెన్నవరం మహబూబ్ బాషా, నాయకులు అప్పన్నగారి కుమార్, పసుల శ్రీరాములు, యూనిట్ ఇంచార్జ్ ఎర్రగుడి జిలాన్, నారాయణస్వామి, ఆంజనేయులు, బెలుగం షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.


పూర్తి చేసిన సి.సి.రోడ్డు, కల్వర్టును పరిశీలిస్తున్న టిడిపి నాయకులు.

# ఎంబీబీఎస్ విద్యార్థులకు ఆ ఫీజు మినహాయింపు

**అమరావతి, అక్టోబర్ 6:**
రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్యకళాశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి కన్వీనర్ కోటాలో ఎంబీబీఎస్ సీటు పొందిన విద్యార్థులకు తర్వాతి కౌన్సెలింగ్‌లో ఆలిండియా కోటాలో అదే కళాశాలలో సీటు వస్తే వారికి విశ్వవిద్యాలయ ఫీజు మినహాయింపు ఉంటుందని విజయవాడలోని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ప్రకటించింది. “ప్రస్తుతం వివిధ కళాశాలల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులు విశ్వవిద్యాలయానికి రూ.10,600 ఫీజు చెల్లించాలి. ఇప్పుడు ఈ మినహాయింపునకు సంబంధించి ఆయా వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్లకు కేటాయింపు పత్రాలు అందజేయాల్సి ఉంటుంది” అని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధికా రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# బెళుగుప్ప కేజీబీవీకి స్వచ్ఛ ఆంధ్ర అవార్డు

## అవార్డు అందుకున్న యస్ఓ నాగరత్నబాయి..

**బెళుగుప్ప, అక్టోబర్ 6:**
బెళుగుప్ప కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ( కేజీబీవీ )ను ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర అవార్డుకు ఎంపికచేసిందని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నాగరత్నబాయి తెలిపారు . సోమవారం జిల్లా కేంద్రమైన అనంతపురంలో ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎస్ఓ నాగరత్నబాయి స్వచ్ఛ ఆంధ్ర అవార్డును ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, ఆర్డీవో మలోల, ఏపీసి శైలజ, డిఇఓ ప్రసాద్ బాబు చేతుల మీదుగా అందుకున్నారు. బెళుగుప్ప కేజీబీవీ లో మొక్కల పెంపకం శుభ్రత బి పరిశుభ్రత , చెత్త కుండీల సద్వినియోగం, మరుగుదొడ్ల నిర్వహణ, ముఖ్యంగా ప్రత్యేకంగా కంపోస్ట్ ఎరువు తయారీ, తద్వారా ఆ ఎరువును కిచెన్ గార్డెన్ లో మొక్కలకు ఉపయోగించిన తీరు జిల్లా అధికారుల బృందంకు అధిక ప్రాధాన్యతనతతో అధికారులు ఎక్కువ పాయింట్లు కేటాయించారు. దింతో కేజీబీవీ జిల్లాస్థాయిలో స్వచ్ఛ్ ఆంధ్ర అవార్డును బెళుగుప్ప కేజీబీవీ కు దక్కింది. వీటితోపాటు ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో కూడా వారి పరిశీలనలో వీటిని అంకితభావంతో ఉత్తమంగా నిర్వహిస్తున్నట్లు తేలింది. కేంద్ర బృందం ఇచ్చిన పలు అంశాలను పరిశీలించిన జిల్లా అధికారులు బెళుగుప్ప కేజీబీవీ కు స్వచ్ఛ ఆంధ్రగా ప్రకటించినట్లు ఎస్ఓ నాగరత్నబాయి తెలిపారు. కేజీబీవీ కు స్వచ్ఛ్ ఆంధ్ర అవార్డు రావడానికి కృషిచేసిన ఉపాధ్యాయనీ బృందానికి, ఇతర సిబ్బందికి ఎస్ఒ ధన్యవాదాలు తెలిపారు. బెళుగుప్ప కేజీబీవీ కు స్వచ్ఛ్ ఆంధ్ర అవార్డు రావడం పట్ల డివైఈవో మల్లారెడ్డి, ఎంఈఓ 2 హరికృష్ణ అభినందనలు తెలిపారు.


ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ నుంచి స్వచ్ఛ ఆంధ్ర అవార్డు అందుకుంటున్న బెళుగుప్ప కేజీబీవీ ఎస్ఓ నాగరత్నబాయి.



స్వచ్ఛ ఆంధ్ర అవార్డును అందుకున్న ఎస్ఓ నాగరత్నబాయిని అభినందిస్తున్న పీఏసీ శైలజ, డిఇఓ ప్రసాద్ బాబు

# ప్లాస్టిక్ రహిత జిల్లాగా సత్యసాయి పుట్టపర్తి

## కాలుష్య రహిత దీపావళి పండుగగా చేసుకుందాం.. స్వచ్ఛ్ ఆంధ్ర జిల్లాస్థాయి అవార్డ్స్ కార్యక్రమం.. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ..

**పుట్టపర్తి, అక్టోబర్ 6:**
ప్లాస్టిక్ రహిత జిల్లాగా సత్యసాయి పుట్టపర్తినీ తీర్చిదిద్దుదామని స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. పుట్టపర్తి శిల్పారామంలో సోమవారం స్వచ్ఛ ఆంధ్ర జిల్లాస్థాయి అవార్డ్స్ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి హాజరైన సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. ప్లాస్టిక్ నిర్మూలన కోసం పుట్టపర్తిని ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చేందుకు ఇక్కడి నుంచే నాంది పలుకుతామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురై ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. క్యాన్సర్ వంటి మహమ్మారి నిర్మూలనకు ప్లాస్టిక్ నిషేధమే ప్రథమ కర్తవ్యం అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ప్లాస్టిక్ నిషేధిత పుట్టపర్తిగా మార్చి కాలుష్యం లేని పట్టణంగా మారుద్దామని తెలిపారు. అదేవిధంగా స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి వినాయకులను మాత్రమే వాడే విధంగా ప్రజల్లో చైతన్యం రావాలని కోరారు. అలాగే ఈ దీపావళికి కాలుష్యం లేని టపాసులు వాడాలని అందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. దీపావళి పండుగ రోజుల్లో టపాసులు వల్ల కాలుష్యం పెరిగి వాతావరణం కలుషితం అవుతుందని తెలిపారు. వీటి వల్ల ప్రజలకు అనేక జబ్బులు వచ్చే అవకాశం ఉందని వీటి వాడకాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల నేటి సమాజంలో క్యాన్సర్ బారినబడి ఎక్కువమంది మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని బాగా పూర్తిగా తగ్గించాలని కోరారు. అదేవిధంగా పుట్టపర్తి నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలో ఖాళీ ప్రాంతాల్లో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందిస్తామని పేర్కొన్నారు. చెట్లు నాటడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఒక చెట్టు లక్ష కేజీల ఆక్సిజన్ ను ఉత్పత్తి చేస్తుందని ఉదాహరణగా ప్రజలకు వెల్లడించారు. ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించి మొక్కలు పెంపకాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సతీష్ కుమార్ యాదవ్ జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ తదితరులు ప్రసంగించారు. స్వచ్ఛ ఆంధ్ర జిల్లాస్థాయి అవార్డు కార్యక్రమంలో కదిరి మున్సిపాలిటీ, చిలుమత్తూరు పంచాయతీ కార్యాలయం తోపాటు పలువురికి అవార్డులను , ప్రశంస పత్రాలను అందజేశారు.

# చెత్తా లేదు.. సంపదా లేదు...

## దిష్టిబొమ్మల్లా నిలిచిన చెత్తతో సంపద తయారీ షెడ్లు.. టిడిపి అధికారంలోకి వచ్చినప్పుడల్లా తెరపైకి.. కార్యాచరణ శూన్యం.. నల్లమాడలో చెత్తంతా చెరువులోకి.. ప్రజారోగ్యం పట్టని అధికారులు..

**నల్లమాడ, అక్టోబర్ 6 :**
చెత్తతో సంపద సృష్టిస్తాం.. ఈమాటలు టీడీపి అధికారంలోకి వచ్చినప్పుడల్లా చెబుతున్నవే. అయితే ఎటువంటి కార్యాచరణ వుండటం లేదు. ఇళ్లల్లో నుంచి పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు సేకరించే చెత్తతో ఎరువులు తయారు చేసి రైతన్నలకు ఎంతో కొంత మొత్తానికి విక్రయించాలన్న ఉద్దేశంతో చెత్తతో సంపద తయారీ పథకం తెరపైకి వచ్చింది. 2017లో అధికారంలో టీడీపీ అధికారంలో వున్నప్పుడు అప్పుడు ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబునాయుడు ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. హుటా హుటిన పంచాయతీల పరిధిలో చెత్తతో సంపద తయారీ కేంద్రేల పేరుతో కోట్ల రూపాయలు వెచ్చించి షెడ్లను, ఆ షెడ్లలో చెత్తను నిల్వ చేసేందకు తొట్టెలను నిర్మించారు. 2018 నవంబర్ మాసంలో పుట్టపర్తి మండలం కప్పల బండ గ్రామ పరిధిలో కేవలం మూడురోజుల్లోనే షెడ్డను నిర్మించి అప్పటి ముఖ్యమంత్రి


ఖాళీగా వున్న తొట్టెలు

చంద్రబాబు నాయుడు స్వయానా ప్రారంభించారు. అప్పట్లో ఉపాధిహామీ పథకం ద్వారా చెత్తతయారీ కేంద్రాల నిర్మాణాలు జరిగాయి. పంచాయతీల వారు సేకరించే చెత్తలో తడిచెత్త, పొడి చెత్తను వేర్వేరుగా ఎరువు తయారీకీ అనుకూలంగా వున్న చెత్తను నిల్వ చేయాలన్నది అప్పటి ప్రభుత్వ ఆదేశాలు. తూతూ మంత్రంగా అయితే అప్పట్లో కొంత హడావుడి చేసి జిల్లా పంచాయతీ అధికారులు ఫోటోలకు ఫోజులిచ్చి రాష్ట్రంలో భారీ మొత్తంలో సంపద తయారీకి నాంది పలికినట్లు బిల్డప్‌లు ఇచ్చారు. కొద్దిరోజుల తర్వాత దాని ఊసే లేకుండా పోయింది. 2019 తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం చెత్తతో


సంపద తయారీ కేంద్రం షెడ్

సంపద తయారీ అనేది ఒక చెత్తకార్యక్రమంగా భావించి కోట్లరూపాయలతో షెడ్ల నిర్మాణాలకై వెచ్చించి టీడీపీ ప్రజాధనాన్ని వృర్థం చేసిందన్న విమర్శలు కూడా చేసింది. అప్పటి నుంచి ఆషెడ్లు దిష్టిబొమ్మల్లా దర్శనమివ్వడమే కాకుండా అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారాయి. తాగుడుబోతులకు ఒక అనువైన షెల్టర్‌గా మారాయి. మరి కొన్ని చోట్ల అయితే ఆ షెడ్ల పరిసరాల్లో వున్న రైతన్నలు పశువుల పాకలుగా వినియోగించుకున్నారు. కాగా 2024లో అధికారంలోకి వచ్చిన టీడీపి ప్రభుత్వం తిరిగి చెత్తతో సంపద తయారీ అనేకార్యక్రమాన్ని తెరపైకి తెచ్చింది.ఎక్కడో ఒకటి రెండు చోట్ల మినహా అత్యధికశాతం కార్యాచరణ సాధ్యపడలేదు. ముఖ్యంగా పంచాయతీల పరిధిలోని అధికారులే ఇదొక చెత్త కార్యక్రమంలే అని పట్టించుకోవడం లేదనే చెప్పవచ్చు. దీంతో పంచాయతీలలో సేకరించిన చెత్తాచెదారాలు గ్రామాల బైట గుంతలు, చెరువుల్లో పడేస్తున్నారు.


నల్లమాడలోని చెత్తతో సంపద తయారీ కేంద్రం

**నల్లమాడలో...**
మండల కేంద్రమైన నల్లమాడలోని బస్టాండ్ వద్దనున్న బ్రిడ్జివద్ద, ప్రభుత్వ కార్యాలయాల వెనుక వున్న చెరువు పంచాయతీ వారు వేసే చెత్తాచెదారాలకు నిలయంగా మారాయి. పాత పంచాయతీ కార్యాలయానికి దగ్గరలో చెత్త తయారీ కేంద్రాన్ని నిర్మించారు. దాన్ని వినియోగించకపోవడంతో నిరుపయోగంగా మారింది. పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు గ్రామంలో సేకరించే చెత్తాచెదారాలన్నీ సంపద తయారీ కేంద్రంలో వేయకుండా చెరువలో పారవేస్తున్నారు. కారణంగా అక్కడ పందులు స్వైర విహారం చేస్తున్నాయి. ఆ ప్రదేశమంతా దోమల అభివృద్ధి కేంద్రంలా మారిపోయింది. చెరువుకు దగ్గరలో నివాసాలుంటున్న వారు దుర్వాసనను భరించలేకపోతున్నారు. అదేవిధంగా దోమకాటుకు గురై రోగాలబారిన పడుతున్నారు. చెత్తతో సంపద తయారీ అనే విషయం ఎలాగున్నా నల్లమాడలో మాత్రం చెత్తాచెదారాలతో ప్రజలకు తిప్పలు తప్పడం లేదు.

**పట్టించుకోని అధికారులు...**
మండల అభివృద్ధి అధికారులైతే కేవలం మండలంలో సచివాలయాల్లో అధికారులు వస్తున్నారాలేదా అని తనిఖీలు చేస్తున్నారు తప్ప నల్లమాడలోనే ప్రభుత్వ కార్యాలయాలకు కూతవేటు దూరంలోని చెరువులో నిలువ చేస్తున్న చెత్తాచెదారాల వల్ల కలిగే దుష్పరిమాణాల గురించి పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మేమేదో విధులు నిర్వహిస్తున్నామని ఫోటోలకు ఫోజులిస్తూ పబ్బం గడుపుకుంటున్నారు తప్పా పరిశుభ్రత, ప్రజారోగ్యం గురించి పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



మాజీ మంత్రి చేతుల మీదుగా స్వచ్ఛత అవార్డు అందుకుంటున్న కేజీబీవీ ప్రిన్సిపాల్ గుల్జార్ బేగం

## కస్తూరిబాగాంధీ బాలికా విద్యాలయానికి
# స్వచ్ఛ ఆంధ్ర జిల్లా అవార్డు

**బత్తలపల్లి, అక్టోబర్ 6:**
స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల లక్ష్యాలను చేరుకోవడంలో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు మండలంలోని సంజీవపురం వద్ద ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంను ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర జిల్లా అవార్డుకు ఎంపిక చేసింది. సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని శిల్పారామంలో సోమవారం జరిగిన పురస్కారాల ప్రధానోత్సవంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి నుంచి ప్రిన్సిపాల్ గుల్జార్ బేగం జిల్లా స్వచ్ఛత అవార్డు, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గుల్జార్ బేగం మాట్లాడుతూ తమ విద్యాలయంలో పరిశుభ్రత అమలు, ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్థాలపై విద్యార్థులకు కల్పించిన అవగాహన వంటి అంశాలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ విజయం కోసం సహకరించిన సిబ్బంది, విద్యార్థులు, విద్యాశాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ హాజరయ్యారు.

# జీఎస్టీ తగ్గింపుపై గురుకుల పాఠశాలలో అవగాహన

**రొళ్ల, అక్టోబర్ 6::**
ఇటీవల కేంద్రప్రభుత్వం పలు వస్తువులపై జి ఎస్ టి తగ్గించడం పై గురుకుల పాఠశాలలో సూపర్ జీఎస్టీ విద్యార్థులు, తల్లిదండ్రులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులచేత ప్లేకార్డులు పట్టుకొని అవగాహన ర్యాలీ చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎం ఇ ఓ శ్రీధర్ మాట్లాడుతూ ఏఏ వస్తువుల పైన జిఎస్టి ఎంత శాతం తగ్గిందో విద్యార్థులు, తల్లిదండ్రులకు వివరించారు. కిరాణా వస్తువులపై 13 శాతం వరకు జీఎస్టీ పొదుపు , రోజువారి నిత్యావసరాలపై 13 శాతం వరకు పొదుపు,


జిఎస్‌టిపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న దృశ్యం

ఆరోగ్య,జీవిత బీమాపై 18 శాతం వరకు పొదుపు చేయవచ్చాన్నారు. దుస్తులు పాదరక్షలు ఏడు శాతం వరకు పొదుపు స్టేషనరీ పై ఏడు శాతం వరకు పొదుపు మందులు పైన ఏడు శాతం వరకు పొదుపు చేయడానికి అవకాశం ఉందన్నారు. ప్రతి పేద మధ్యతరగతి కుటుంబానికి 15000 వరకు ఆదావుతుందని తెలియజేశారు. అలాగే ప్రతి ఒక్కరికి జి ఎస్ టి అమలుపై తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్,పాఠశాల ప్రిన్సిపాల్ మైలారప్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరైనారు.

# ఎస్టీ బాలుర ఆశ్రమ స్కూల్‌కి స్వచ్ఛ అవార్డు

**పుట్టపర్తి, అక్టోబర్ 6:**
నల్లమాడలోని ఎస్టీ బాలుర ఆశ్రమ పాఠశాలకు శ్రీ సత్య సాయి జిల్లా స్థాయిలో స్వచ్ఛ అవార్డు దక్కింది. సోమవారం పుట్టపర్తి లోని శిల్పారామంలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సతీష్ కు స్వచ్ఛ అవార్డు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. గత మూడు మాసాలుగా పాఠశాలను తనిఖీ చేసిన అధికారులు జిల్లా స్థాయిలోనే పరిశుభ్రంగా ఉన్న పాఠశాలగా గుర్తించారు. దీంతో పాఠశాలకు స్వచ్ఛ అవార్డు దక్కిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సతీష్ సంతోషం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులతో పాటు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డుని అందుకున్నారు.



స్వచ్ఛ అవార్డు అందుకుంటున్న నల్లమాడ ఎస్టీ ఆశ్రమ పాఠశాల సిబ్బంది


కోడిపల్లి రమేష్‌ను ఆహ్వానిస్తున్న బీసీ బాయ్స్ హాస్టల్ వార్డెన్ సికిందర్ బాషా

## వాల్మీకి జయంతోత్సవానికి పలువురికి ఆహ్వానం
*బీసీ బాయ్స్ హాస్టల్ వార్డెన్ సికిందర్ బాష..*

**అగళి, అక్టోబర్ 6:**
ఈనెల 7న పుట్టపర్తి ఎపిజె అబ్దుల్ కలాం షాదీమహల్ ఫంక్షన్ హాల్‌లో చేపట్టే వాల్మీకి జయంతోత్సవానికి హాజరు కావాలని మండలంలోని వాల్మీకి బోయ కులానికి చెందిన వివిధ హెూదాలో ఉన్న మధూడి తిప్పేస్వామి, కోడిపల్లి రమేష్, శివప్ప, మంజునాథ్, హేమంతరాజు, తదితర నాయకులను సోమవారం వారి స్వగృహాలకు బీసీ బాయ్స్ హాస్టల్ వార్డెన్ సికిందర్ బాషా ఆహ్వానించారు. కొందరు అందుబాటులో లేకపోవడంతో ఫోన్ ద్వారా ఆహ్వానించినట్లు తెలిపారు. ప్రభుత్వ లాంచనంతో వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలను నిర్వహించాలని ఆదేశించడం విధితమే. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా కేంద్రంలో నిర్వహించే ఈ వేడుకలకు వాల్మీకులను ఆహ్వానించే పనిలో అధికారులు నిమిగ్నమైనారు. ఇందులో భాగంగా మండలంలోని వాల్మీకి నాయకులకు ఆహ్వాన పత్రికలను అందించి హాస్టల్ వార్డెన్ సికిందర్ బాషా ఆహ్వానిస్తున్నారు.

# జీఎస్టీ తగ్గింపుపై బుల్లసముద్రంలో విస్తృత ప్రచారం

**అగళి, అక్టోబర్ 6:**
జీఎస్టీ తగ్గింపుపై బుల్లసముద్రంలో బిజెపి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ జైపాల్ అధర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. జీఎస్టీ తగ్గింపుతో చిరు వ్యాపారులకు కలిగే ప్రయోజనాలపై విలేజ్ అగ్రికల్చర్ ఆఫీసర్ చంద్ర విస్తృత ప్రచారం నిర్వహించారు. అలాగే మెడికల్ షాపులు, వస్త్రదుకాణాలు, కిరాణా, పండ్ల దుకాణాలు తదితర వ్యాపార ప్రదేశాలను సందర్శించి,వ్యాపారులు %ఁ% ప్రజలతో మమేకమై జీఎస్టీ తగ్గింపు వల్ల కలిగే లాభాలను స్వయంగా వివరించారు.ప్రజల్లో అవగాహన పెంచే విధంగా ప్రతి వ్యాపార ప్రదేశంలో ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేయాలని వ్యాపారులకు సూచించారు. జీఎస్టీ తగ్గింపు పట్ల ప్రధాని మోదీ, సీ.యం. చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ బాలకృష్ణ. లెంకప్ప. నంజుండప్ప, హనుమంతు. కృష్ణప్ప పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, నాయకులు, ప్రజలు

# వేరుశెనగ పంట కోత ప్రయోగాలు

**బత్తలపల్లి, అక్టోబర్ 6:**
ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన వేరుశనగ పంట దిగుబడి అంచనాల కోసం పంట కోత ప్రయోగాలను అధికారులు ప్రారంభించారు. సోమవారం ధర్మవరం ఆర్డీఓ కార్యాలయం ఉపగణాంక అధికారి ఎస్. గోపాల్ పర్యవేక్షణలో ఈ ప్రయోగాలను నిర్వహించారు. బత్తలపల్లి మండలం దంపెట్ల గ్రామంలోని రైతు కే. రామలక్ష్మమ్మ పొలంలో ఏఈఓ ఆర్. శ్రీనివాసులు ఆధ్వర్యంలో 5%ఇ%5 మీటర్ల కొలతతో పంట కోత ప్రయోగం జరిగింది. ఇందులో 3.640 కేజీల దిగుబడి నమోదైనట్లు ఏఎస్ఓ డాక్టర్ లక్ష్మీ నరసింహ శర్మ తెలిపారు. పంట దిగుబడి అంచనాలను నిర్ధారించడానికి ఈ ప్రయోగాలు దోహదపడతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఏఏ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీఈఓ రవికుమార్, ఏఎస్ఓ శర్మ, గ్రామ రైతులు పాల్గొన్నారు.


దంపెట్లలో పంటకోత ప్రయోగాలు నిర్వహిస్తున్న అధికారులు


కృష్ణా జలాలతో నిండిన మణూరు చెరువులో బోటులో తిరుగుతున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు , నాయకులు

## కృష్ణమ్మకు జలహారతి.. ఎమ్మెల్యే ఎంఎస్ రాజు..

# రైతన్నల అభివృద్ధి, సంక్షేమం సిఎం చంద్రబాబుతోనే సాధ్యం

**అగళి, రొళ్ల, అక్టోబర్ 6:**
రైతన్నల అభివృద్ధి, సంక్షేమం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలిపారు. మడకశిర మండలం మణూరు చెరువుకు హంద్రీ నివా కాలువద్వారా క్రిష్ణ జలాలు సోమవారం చేరుకోవాడంతో ఎమ్మెల్యేతో పాటు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, టీడీపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,రాష్ట్ర కుంచిటివక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ తదితరులతో కలసి కృష్ణమ్మకు జలహారతినిచ్చి ఘన స్వాగతం పలికారు. మణూరు చెరువులో గంగపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఈ ప్రాంతప్రజలకు కూటమి పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం చంద్రబాబు మడకశిర పర్యటనకు వచ్చిన సందర్భంగా గుండుమల కేంద్రంగా కర్నాటక సరిహద్దులో ఉన్న మడకశిర నియోజక వర్గంలోని అన్ని చెరువులకు కృష్ణ జలాలు నింపుతామని మాట ఇచ్చారని దీనిలో భాగంగానే నేడు గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి మడకశిరకు కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతున్న విషయం తెల్సిందేనని అన్నారు.తమిళనాడు బార్డర్ లోని కుప్పం నియోజక వర్గం,కర్నాటక బార్డర్ లోని మడకశిర నియోజక వర్గంనకు క్రిష్ణ జలాలు అందిస్తున్న ఘనత సిఎం చంద్రబాబుకు దక్కిందన్నారు. మడకశిర నియోజకవర్గంలోని చిట్టచివరన ఉన్న అమరాపురం అగళి మండలాలకు క్రిష్ణా జలాలు తీసుకొచ్చి జలహారతి నిచ్చేందుకు సిఎం చంద్రబాబు వస్తున్నారన్నారు. అదేవిదంగా గుడిబండ,రొళ్ల మండలాలకు కూడా కృష్ణ జలాలు తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే వివరించారు.ఈ కార్యక్రమంలో మడకశిర టీడీపి మండల కన్వీనర్, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అగలి మండలం నుంచి జడ్పిటిసి ఉమేష్, మండల కన్వీనర్ తిప్పేస్వామి, మాజీ ఎంపీపీ నరసింహప్ప, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు శివరాములు,శిల్ప కెంచప్పయాదవ్,బిసి సెల్ అధ్యక్షుడు రాజగోపాల్, మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ శివప్ప, మాజీ ఎంపిటిసి మల్లికార్జున, సీనియర్ నాయకులు కోడిపల్లి రమేష్,ముత్తేపల్లి గురునాథ్, రెడ్డి, సీనియర్ నాయకులు గాయత్రి కాలనీ టీపొడి రాజన్న, గొల్లహట్టి చిక్కన్న, యువ నాయకులు ఉల్లేకెర దేవరాజు,భూతరాజు, డీలర్ మంజునాథ్, ఇనగలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ యోగీష్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, ఒకలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, సింగిల్ విండో అధ్యక్షులు మండల కన్వీనర్లు, కౌన్సిలర్లు క్లస్టర్ ఇన్చార్జులు ప్రధాన కార్యదర్శులు, రైతు సంఘాల నాయకులు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.


గంగ పూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, తదితర నాయకులు


జల హారతి కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కెంచప్ప యాదవ్. చంద్రబాబు, లోకేష్ ఫోటోలతో నేతలు, ర్యాలీగా వస్తున్న దృశ్యం. చెరువులో ఈత కొట్టుతున్న ఎమ్మెల్యే

# బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ కృషి



పెద్దకడబూరు గ్రామ శివార్లలో ఈపంట నమోదును పరిశీలిస్తున్న ఏవో సుచరిత

### సీడీపీవో రాజేశ్వరి దేవి ..

**పెద్దకడబూరు, అక్టోబర్ 6 :** బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసీడీఎస్ సీడీపీవో రాజేశ్వరి దేవి, డీసీపీవో శారద పిలుపునిచ్చారు. సోమవారం పెద్దకడబూరు గ్రామంలోని కస్తూరి బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రిన్సిపాల్ రుక్సానా పర్వీన్ సమక్షంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయకుమారి ఆధ్వర్యంలో 'భేటి బచావో – భేటి పడావో' – కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిశోర బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ద పెట్టాలని సూచించారు. కిశోర బాలికల ఎదుగుదలపై గ్రామ సచివాలయాల స్థాయిలో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. 11 నుండి 18 సంవత్సరాల బాలికలకు రుతుక్రమ శుభ్రత, లింగ అసమానత, బాలల హక్కులు, రక్షణ, సైబర్, ఆన్లైన్ భద్రత, ఆర్థిక నిర్వహణ, కౌమర బాలికల నాయకత్వం, సాధికారత తదితర అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. కిశోర బాలికలకు సరైన విజ్ఞానం అందించి జీవితంలో అన్ని విధాలుగా ఎదిగేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని కిశోర బాలికల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అలాగే పదేళ్లలోపు వయసున్న బాలికలకు ఎలాంటి సమస్యలున్నా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నంబరు కాల్ చేసి తెలియజేయాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాత అమ్మాయిలకు పెళ్లిళ్లు చేయాలని కోరారు. సమాజంలో ఆడపిల్లలపై జరుగుతున్న అణచివేత, వారి హక్కుల సంరక్షణ కోసం అంగన్వాడీ కార్యకర్తలు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ నరసింహులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



భేటి బచావో – భేటి పడావో కార్యక్రమంలో మాట్లాడుతున్న సీడీపీవో రాజేశ్వరి దేవి



బాలికలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

## ఈపంట నమోదు గడువు పెంపు

### ఏవో సుచరిత ..

**పెద్దకడబూరు, అక్టోబర్ 6 :** ఖరీఫ్ సీజన్ సాగుకు సంబంధించిన ఈ క్రాప్ డిజిటల్ సర్వే నమోదు గడువును ఈ నెల 25వ తేదీ వరకు పొడగించినట్లు మండల వ్యవసాయ అధికారిణి సుచరిత తెలిపారు. సోమవారం పెద్దకడబూరు గ్రామ శివారుల్లో ఈ క్రాప్ నమోదును ఏవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన గడువు లోగా చాలా మంది రైతులు తమ పంటలను నమోదు చేసుకోలేక పోయారన్నారు. కావున మిగిలిపోయిన రైతులందరూ తప్పనిసరిగా తమ పంట వివరాలను రైతు సేవా కేంద్రాల ద్వారా పంటలను నమోదు చేసుకోవాలన్నారు. ఈ క్రాప్ నమోదు ద్వారా రైతులకు ప్రభుత్వ పథకాలు, ముఖ్యంగా పంటల భీమా, ప్రభుత్వ కొనుగోలు ద్వారా మద్దతు ధరతో పంట అమ్మకాలు వంటి ప్రయోజనాలు పొందవచ్చునని తెలిపారు. డిజిటల్ సర్వే ద్వారా సేకరించిన సమాచారం అన్ని రైతు సంక్షేమ కార్యక్రమాలకు ఏకైక ప్రమాణికంగా పని చేస్తుందన్నారు. కావున ప్రతి రైతు తమ సాగు వివరాలు నమోదు అయ్యేలా చూసుకోవాలని, ఈ కేవైసి పూర్తి చేసుకున్న పంటలకు మాత్రమే భీమా వంటి ప్రయోజనాలు వర్తించే అవకాశం ఉంటుందని తెలిపారు.

## ఆర్డిటి ఎస్సీ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ ఏర్పాటు చేయాలి

### ఎంఆర్పిఎస్, జై భీమ్ ఆధ్వర్యంలో రాస్తారోకో..

**కౌతాళం, అక్టోబర్ 6:** మండలంలోని ఏరిగేరి గ్రామం ఆర్డిటి ఎస్సీ కాలనీలో కనీస మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ ఏపీ ఎంఆర్పిఎస్ , జై భీమ్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమన్ని ఉద్యేశించి ఏపీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సువర్ణ రాజు, జై భీమ్ అధ్యక్షులు అవతారం మాట్లాడుతూ గ్రామంలో ఆర్డిటి నిరుపేదల కోసం ఉచితంగా దాదాపు 100 ఇళ్లు నిర్మించి ఇస్తే ఈ ప్రభుత్వలు కనీస సౌకర్యాలు అయిన రోడ్లు, డ్రైనేజీ, నీళ్లు వంటి సౌకర్యాలు కలిపించకపోవడం సిగ్గుచేటు అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు కావొస్తున్న ఎస్సీ కాలనీలో వసతులు కనిపించకపోవడం అంటే ఎస్సీల పట్ల ఈ ప్రభుత్వాలకు ఎంత చిత్త శుద్ధి ఉందో అర్థం అవుతోందన్నారు. ప్రతి ఇంటి ముందు మురుగునీరు ఆగిపోయి దోమలు, పురుగులు, పాముల మధ్య బిక్కుబిక్కుమంటూ పేద ప్రజలు ప్రాణాలను అరిచేతులు పట్టుకొని జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ఇప్పటికే దోమల బెడద, మలేరియా, డెంగ్యూ జ్వరాలతో ప్రైవేటు ఆసుపత్రులలో డబ్బులు ఖర్చు పెట్టుకోలేక అత్యంత దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం, అధికారులు స్పందించి ప్రత్యేక నిధులు కేటాయించి కాలనీ సమస్యలు పరిష్కారించాలి కోరారు. లేకపోతే మండలంలోని ఎస్సీలను ఐక్యం చేసి పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజు, చిన్న, వీరేష్, ఆదాము, హరి, సల్మాన్, కుమార్, శీను, నరసప్ప, రాజు, సుధాకర్, మరియు పెద్ద ఎత్తున ఎస్సీ కాలనీవాసులు ఆర్డిటి కాలనీవాసులు పాల్గొన్నారు.



రోడ్డుపై ధర్నా చేస్తున్న ఆర్డిటీ కాలనీవాసులు.
ధర్నాలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సువర్ణ రాజు, జై భీమ్ అధ్యక్షులు అవతారం



రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందిపడుతున్న ఆర్డిటీ కాలనీవాసులు. కాలనీలో రోడ్డుపై పెరిగిన పిచ్చి మొక్కలు . సరైన డ్రైనేజీ లేక ఇళ్లల్లోకి చేరుతున్న డ్రైనేజీ నీళ్లు



తహసీల్దార్ గీతా ప్రియదర్శిని వినతిపత్రం అందజేస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు

## పెద్దకడబూరును కరవు మండలంగా ప్రకటించాలి

### తహసీల్దార్ గీతా ప్రియదర్శిని వినతి ..

**పెద్దకడబూరు, అక్టోబర్ 6 :** అతివృష్టి కారణంగా పెద్దకడబూరును కరువు మండలంగా ప్రకటించి, రైతులకు పంట నష్టపరిహారం అందించాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి సత్యన్న, మండల కార్యదర్శి హనుమంతు డిమాండ్ చేశారు. సోమవారం పెద్దకడబూరులో ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో తహసిల్దార్ గీత ప్రియదర్శినికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ వారు మాట్లాడుతూ మండలంలో నెల రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పంట పొలాలన్నీ నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని ప్రధాన పంటలైన పత్తి, వేరుశనగ, ఆముదము, ఉల్లి, సజ్జలు, పొద్దుతిరుగుడు, మిరప, మొక్కజొన్న తదితర పంటలు అధిక వర్షాల వల్ల భారీగా నష్టం వాటిల్లిందన్నారు. రైతులు ఎకరానికి 50 వేల నుండి 80 వేల రూపాయల దాకా పెట్టుబడి పెట్టి చేసిన వ్యవసాయం మొత్తం అతివృష్టి వలన తీవ్రంగా పంటలు నష్టపోయారన్నారు. చేతికి అందివచ్చిన పంట వర్షాల వల్ల నష్టం వాటిల్లితే, మరోపక్క మిగిలిన పంటకు సరైన గిట్టుబాటు ధర లేక రైతులు అప్పుల్లో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు . ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ఎకరానికి 50 వేల రూపాయలు పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే గతంలో ప్రభుత్వం పెద్దకడబూరు మండలాన్ని కరువు మండలముగా ప్రకటించిందని . కాని నేటి వరకు కరువు సహాయక నిధులు రైతులు ఖాతాలో జమ కాలేదని, తక్షణమే వాటిని కూడా రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల నాయకులు రామాంజనేయులు, చిన్న ఈరన్న, తిమ్మయ్య, చిన్న నరసన్న తదితరులు పాల్గొన్నారు.



హనుమాపురంలో గ్రామసభ జరుగుతున్న దృశ్యం

## మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తాం

**పెద్దకడబూరు, అక్టోబర్ 6 :** గ్రామ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనయే లక్ష్యంగా పని చేస్తామని పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. సోమవారం పెద్దకడబూరు మండల పరిధిలోని హనుమాపురం గ్రామ సచివాలయంలో గ్రామ సర్పంచ్ పూజారి ఇందిరమ్మ అధ్యక్షతన గ్రామసభ జరిగింది. టీడీపీ నాయకులు బీపీ ఈరన్న, రాజశేఖర్ గ్రామసభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, డ్రైనేజీ, సీసీ రోడ్లు నిర్మించడమే ప్రధాన లక్ష్యంగా గ్రామ పంచాయతీ పని చేస్తుందని తెలిపారు. గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

## అధ్వాన్నంగా మారిన కౌతాళం - సిరుగుప్ప రోడ్డు

**కౌతాళం, అక్టోబర్ 6:** కౌతాళం నుండి సిరుగుప్ప వెళ్లే రోడ్డు అధ్వాన్నంగా తయారైందని సమాచార హక్కు ఐక్య వేదిక మండల అధ్యక్షుడు వై రామచంద్ర, ఉమేష్ గౌడ్, మధు అన్నారు. కనీసం మనుషులు కూడా తిరగలేని పరిస్థితి నెలకొందన్నారు. స్త్రీ శక్తి భవనం నుండి జమ్మి చెట్టు టర్నింగ్ వరకు రోడ్డు వేసినా డ్రైనేజీ లేకపోవడంతో మురికి రోడ్డుపై పారుతోందన్నారు. ఆర్ అండ్ బి ధికారులు మండలంలో ఉద్యోగం చేస్తున్నారా లేదా అన్న సందేహం కలుగుతోందన్నారు. పంచాయతీ ద్వారా సిసి రోడ్డు వేయించాలన్నారు. సిసి రోడ్డు వేస్తేనే సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు.



రోడ్డుపై నిలిచిన వర్షపు నీళ్లు



రోడ్డు గుంతను వెంటనే మూసివేయాలని కోరుతున్న సమాచార హక్కు ఐక్య వేదిక నేతలు వై రామచంద్ర ఈ ఉమేష్ గౌడ్



విరాళం అందిస్తున్న భక్తులు

## శ్రీశైల మల్లన్న అన్న ప్రసాద పథకానికి విరాళం



విరాళం అందిస్తున్న భక్తుడు

**శ్రీశైలం, అక్టోబర్ 6:** శ్రీశైలం మహాక్షేత్రంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివారి నిత్య అన ప్రసాద పథకానికి దాతలు విరాళాలు అందించారు. గుంటూరుకు చెందిన వీర శేఖరరావు రూ. 1,00,116, కర్నూలుకు చెందిన ఎల్. రమేష్‌బాబు రూ. 1,01,101 పర్యవేక్షకులు కే శివప్రసాద్‌కు అందించారు. దాతలు అందించిన విరాళానికి సంబంధించిన రసీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందించి దాతలను ప్రోత్సహించారు.



పౌర్ణమిని పురస్కరించుకొని అమ్మవారికి లక్ష కుంకుమార్చన నిర్వహిస్తున్న అర్చక స్వాములు . గిరి ప్రదక్షిణ నిర్వహిస్తున్న దృశ్యం

## శ్రీశైలంలో పౌర్ణమి ప్రత్యేక పూజలు

**శ్రీశైలం, అక్టోబర్ 6:** శ్రీశైల మహా క్షేత్రంలో పౌర్ణమిని పురస్కరించుకొని ఊయల సేవ, లక్ష కుంకుమార్చన, పల్లకి ఉత్సవాన్ని అర్చక స్వాములు సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు . శ్రీశైల దేవస్థానంలో ప్రతి శుక్రవారం, పౌర్ణమి, మూలా నక్షత్రం రోజుల్లో ఉయ్యాల సేవ, లక్ష కుంకుమార్చన, ప్రతి ఆదివారం, పౌర్ణమి,మూల నక్షత్రం రోజుల్లో సర్కారీ సేవగా పల్లకి ఉత్సవం దేవస్థానం వారు లోకకళ్యాణాన్ని కాంక్షిస్తూ నిర్వహిస్తున్నారు.. పౌర్ణమి ఘడియలు సోమవారం మధ్యాహ్నం నుంచి రావడంతో ఊయల సేవ , లక్ష కుంకుమార్చన, పల్లకి ఉత్సవాన్ని అర్చక స్వాములు సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. లోక సంక్షేమాన్ని కాంక్షిస్తూ సంకల్పం పఠించారు .స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.పల్లకి ఉత్సవం నిర్వహిస్తున్న అర్చకులు



స్వామి అమ్మవార్లకు ఊయల సేవ నిర్వహిస్తున్న అర్చక స్వాములు



మొక్క జొన్నను ఆరపెడుతున్న రైతులు

# మొక్కజొన్నను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

## రైతులను నిండా ముంచుతున్న వ్యాపారస్తులు

**దువ్వూరు, అక్టోబర్ 6:**
దువ్వూరు మండలంలో మొక్కజొన్న పంటను రైతులు సాగు చేశారు. ప్రస్తుతము నూర్పిల్లు కొనసాగుతున్నాయి. వ్యాపారస్తులు అంత సిండికేట్ అయి రైతులు వద్ద 1500 నుంచి 2000 రూపాయలతో కొనుగోలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వము మద్దతు ధర ప్రకటించిన 2400 రూపాయలతో రైతుల వద్ద నుంచి ప్రభుత్వమే వెంటనే కొనుగోలు చేయాలని రైతులు తెలియజేస్తున్నారు. అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం వెంటనే స్పందించి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. దువ్వూరు మండలములోని దాసరి పల్లె, నీలాపురం, మూడిండ్లపల్లె, బాలాయపల్లె, మధిరేపల్లె, చిన్న సింగన పల్లె, పెద్ద సింగన పల్లె, చల్లబసాయపల్లె, గొల్లపల్లె,మనేరంపల్లె, గుడిపాడు, రామాపురం, మీర్జాఖాన్ పల్లె,రామ్ సాయినగర్, జిల్లెల్ల, భాకరాపురం, తదితర గ్రామాలలో రైతుల మొక్కజొన్న పంట సాగును విస్తారంగా చేశారు. నుర్పిళ్లు కూడా మొదలయ్యాయి. కేంద్రం మొక్కజొన్నలకు కనీస మద్దతు ధర గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది రూ. 175 పెంచి రూ.2,400 చేసిందన్నారు. కానీ రైతులకు దీనివల్ల ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయింది. దీనికి కారణం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం. దీనివల్ల వ్యాపారస్తులు అందరూ సిండికేట్ గా ఏర్పడి, ధర అమాంతం తగ్గించి రైతులను నిండా ముంచుతున్నారని మండలంలోని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కావున వెంటనే మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మొక్కజొన్నలను ప్రభుత్వం కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని దువ్వూరు మండలంలోని రైతులు కోరుతున్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న వర్ధంతి

## వడ్డెర సంఘం నాయకులు..

**బద్వేల్, అక్టోబర్ 6:**
బద్వేల్ పట్టణంలోని వడ్డెర కాలనీలో ఆంధ్రప్రదేశ్ వడ్డెర వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం వడ్డే ఓబన్న వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వడ్డెరవృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇరగ దిండ్ల. రమణయ్య జిల్లా నాయకులు తురక. సునీల్ లు మాట్లాడుతూ వడ్డే ఓబన్న కర్నూలు జిల్లా రేనాటి ప్రాంతంలో మారుమూల గ్రామంలో సుబ్బన్న, సుబ్బమ్మ దంపతులకు 1807 జనవరి 11న జన్మించారన్నారు. ఓబన్న గ్రామంలోని పిల్లలందరికంటే సురుకైన వ్యక్తిగా విలంబు కరసాన వంటి వాటిలలో భిన్నత్వాన్ని నూపే శక్తి సామర్థ్యాలను కలిగిన వ్యక్తిగా నారసింహారెడ్డి తండ్రి వడ్డే ఓబన్నలో చూసి సుబ్బన్నకు నీ కుమారుడు నా కుమారుడు నరసింహారెడ్డితో కలిసి విద్య నేర్చుకుంటాడని చెప్పారన్నారు. ఓబన్నను చిన్నతనంలోనే నరసింహారెడ్డి ఇంటిలో వదిలి పెట్టగా ఓబన్న అన్ని విద్యలను అప్పటి సైన్యాధిపతి దగ్గర నేర్చుకున్నారని తరువాత రేనాటి సంస్థానమునకు నరసింహారెడ్డిను సామంత రాజుగా నియమించారన్నారు. ఓబన్న వ్యక్తిగత అంగరక్షుడుగాను ఆ సంస్థానమునకు సైన్యాధిపతిగా ఉన్నారన్నారు. రేనాటి ప్రాంతంలో రైతులకు పంటలు పండకపోయినా బ్రిటిష్ వారికి పంట పొన్నును కట్టాల్సిందేనని బ్రిటిష్ వారు సాగించిన దుర్మార్గాలను రైతులు, వృత్తిదారులు, వ్యవసాయ కూలీలు ,కార్మికులు అందరూ వ్యతిరేకించారన్నారు. బ్రిటిష్ వారికి రేనాటి ప్రాంతం ప్రజలకు మధ్య భీంకర పోరు జరుగుతున్నది రేనాటి ప్రాంత సంస్థానం సామంత రాజు అయిన నరసింహారెడ్డి సైన్యాధిపతి వడ్డే ఓబన్న బ్రిటిష్ వారికి మరియు బ్రిటిష్ వారి ఆగడాలను అరికట్టాలని స్వేచ్ఛ కావాలని స్వాతంత్రం రావాలని ఇంగ్లీష్ వారి చేతులలో బందీలుగా బతకలేమని కోట్లాది మంది దేశభక్తులు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటాలను ఉద్యమాలను సాగిస్తూ ఉండినారు, అందులో భాగంగా నోస్ట్ర రాయలసీమ ప్రాంతంలో గిద్దలూరు పేరసోమల మధ్య గల జగన్నాథ కొండపై జరిగిన యుద్ధంలో బ్రిటిష్ వారితో పోరాడిన మొదటి తరం స్వాతంత్ర సమర యోధుడు వడ్డే ఓబన్న, బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా రేనాటి ప్రాంతంలో వేగు చుక్కలా నిప్పు రవ్వలా ఒక మహా ఉద్యమాన్నికి కీలక పాత్ర పోషించి 1846 అక్టోబర్ 06 న బ్రిటిష్ సైన్యం జరిపిన కాల్పులలో వీరమరణం పొందిన స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న అని కొనియాడాడు. వడ్డే ఓబన్న లాంటి వారి స్ఫూర్తిని ఎందరో మహానుభావులు అందిపుచ్చుకొని స్వాతంత్ర ఉద్యమంను నడిపినారు ఆ తర్వాత కాలంలో మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్ ,భగత్ సింగ్ గురుదేవ్ లాంటివారు లక్షలాదిమంది మేధావులు, యువకులు, మహిళలు ఆ ఉద్యమానికి సారధులై ముందుకు నడిచారు కోట్లాదిమంది స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. ఆ ఉద్యమంలో లక్షల్లో అమరులై వీర మరణం పొందారన్నారు. వారందరి త్యాగ ఫలితమే ఆరోజు భారత దేశానికి స్వాతంత్రం వచ్చిందని గుర్తు చేశారు.
రాష్ట్రంలో తెలుగుదేశం జన సేన బిజెపి కూటమి ప్రభుత్వం కేంద్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలని వడ్డెర వృత్తిదారుల కు గ్రానైట్ పారులపై ,కంకర కోరీలపై ,గ్రావిల క్వారీలపై , ఇసుక , మైనింగ్ లాంటి క్వారీల అన్నింటిలో వడ్డెర వృత్తిదారుల కు పూర్తి హక్కును కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కుల గణన ను వెంటనే చేపట్టి వడ్డెరలు ఎంతమంది ఉన్నారో తేల్చి జనాభా ప్రాతిపదికన ప్రభుత్వాలు నిధులు కేటాయించి ఆ నిధులను వడ్డెర్ల సంక్షేమం కోసం ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. వడ్డెర కార్పొరేషన్ కు 1500 కోట్లు బడ్జెట్లో కేకయించాలని ఆ నిధులను వడ్డెర్ల అభివృద్ధికి సంక్షేమానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు.
దేశానికి స్వాతంత్రం వచ్చింది గాని ప్రజలందరకి ఆ ఫలితాలు అందడం లేదని పెట్టుబడిదారులు, సామ్రాజవాదులు, కార్పొరేటర్లు, బడా భూస్వాములకే స్వాతంత్రం వచ్చింది అని భావించాలని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలందరకి కూడు, గుడ్డ ,గూడు అవసరమని ప్రజల అవసరాలను కేంద్ర , రాష్ట్రాలను పాలించే పాలకులు పట్టించుకోవడంలేదని ప్రజలలో ఏదో ఒక రోజు కచ్చితంగా తిరుగుబాటు వస్తుందని జోష్యం చెప్పారు. వడ్డెర వృత్తిదారులు ఇంకా అనేక చేతి వృత్తిదారులు ప్రభుత్వ సహకారం కోసం ఎదురుచూస్తున్నారని , ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి ప్రజల అవసరాలను గుర్తించి వారి సంక్షేమాన్ని పట్టించుకోని ప్రజలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రోజురోజుకు చేతివృత్తులు కునారెలుతున్నాయని ఆ వృత్తుల్లో కొనసాగే వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకారాన్ని అందించాలని వారి సంక్షేమంను పట్టించుకోవాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ప్రతి వృత్తిదారునికి 50 సంవత్సరాలకు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వడ్డెర నాయకులు గంప.నారాయణమ్మ వెంకటసుబ్బమ్మ నాగమణి నర్సమ్మ బత్తల బాలయ్య ఇండ్ల వెంకటేశు వెంకటసుబ్బయ్య వెంకటరమణ పెంచలయ్య వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.



స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న చిత్రపటానికి నివాళులు అర్పించిన వడ్డెర సంఘం నాయకులు

## కల్తీ మద్యం కేసు ..

# ఇద్దరు టీడీపీ నేతలపై సస్పెన్షన్ వేటు

**ములకలచెరువు ,అక్టోబర్ 6:**
కల్తీ మద్యం వ్యవహారంపై టీడీపీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. తంబళ్లపల్లి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి జయచంద్రారెడ్డి, స్థానిక నేత సురేంద్ర నాయుడుపై సస్పెన్షన్ వేటు వేసింది.ఈ మేరకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రకటన విడుదల చేశారు. అన్నమయ్య జిల్లా ములకలచెరువు కల్తీ మద్యం తయారీ వ్యవహారంపై తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. ఆరోపణలు ఎదుర్కొంటున్న తెలుగుదేశం పార్టీ నాయకులపై కఠిన చర్యలు చేపట్టింది. ఈ కేసులో ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వచ్చిన తంబళ్లపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్?ఛార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి, స్థానిక తెలుగుదేశం పార్టీ నేత కట్టా సురేంద్ర నాయుడులను పార్టీ నుంచి తాత్కాలికంగా సస్పెండ్ చేశారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రకటన విడుదల చేశారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. నకిలీ మద్యం వ్యవహారంలో జయచంద్రారెడ్డి వ్యక్తిగత కార్యదర్శి రాజేశ్, సన్నిహితుడు జనార్దన్ రావు, సమీప బంధువుల పాత్ర ఉన్నట్లు నిర్ధారణ కావడంతో వారిపై ఎక్సైజ్ అధికారులు కేసు నమోదు చేశారు.

# నేను దేవుడినని చెప్పినా అమ్మ నమ్మలేదు.. అందుకే అమ్మను దేవుడి వద్దకు పంపించా...


## తల్లిని చంపిన తనయుడి కేసు.. పోలీసుల విచారణలో వెల్లడి



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 6:**
తాను దేవుడినని, ఈ విషయం తన తల్లికి చెప్తే నమ్మడం లేదని, అందుకే దేవుడి వద్దకే పంపించానని తల్లిన చంపిన తనయుడు యశ్వంత్ కుమార్ పోలీసులకు చెప్పినట్లు తెలుస్తోంది. మానసిక స్థితి సరిగా లేని కొడుకు చేతిలో కన్నతల్లిని దారుణ హత్య చేసిన ఘటన ప్రొద్దుటూరులో కలకలం రేపిన సంగతి తెలిసిందే.
యశ్వంత్ మానసిక స్థితిపై పోలీసులు విచారణ చేపట్టారు. హైదరాబాద్‌లో యశ్వంత్ పెరిగిన పరిస్థితులు గతంలో ఇతని మానసిక స్థితులపై పోలీసులు ఆరా తీస్తున్నారు. లక్ష్మీదేవి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పజెప్పడంతో సోమవారం ఉదయం లక్ష్మీదేవి మృతదేహానికి బంధువులు అంత్యక్రియలు చేపట్టారు. తలకొరువి పెట్టడానికి కొడుకును పంపించాలంటూ పోలీసులను తండ్రి భాస్కర్ కోరారు.



ప్రొద్దుటూరు శ్రీరామ్‌నగర్‌కు చెందిన లక్ష్మీదేవి, భాస్కర్ రెడ్డి దంపతులకు యశ్వంత్ కుమార్ రెడ్డి ఒక్కడే కుమారుడు. ఒక్కడే కుమారుడు కావడంతో చిన్నప్పటి నుంచి గారాబంగా పెంచుకున్న దంపతులు యశ్వంత్ కుమార్ ను బీటెక్ వరకు చవించారు. బీటెక్ పూర్తి చేసి నాలుగు సంవత్సరాలు పూర్తి అవుతున్న ఇంతవరకు యశ్వంత్ కుమార్‌కు ఉద్యోగం రాలేదు. ఉద్యోగ ప్రయత్నంలో భాగంగా నాలుగు సంవత్సరాలుగా హైదరాబాద్‌లోనే ఒక్కడే రూమ్‌లో ఉంటూ ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నాడు యశ్వంత్ కుమార్. యశ్వంత్ కుమార్ నెల ఖర్చులకు తల్లిదండ్రులు డబ్బు పంపించేవారు. అయితే, ఇటీవల యశ్వంత్ కుమార్ మానసిక స్థితిలో మార్పు గమనించిన తల్లిదండ్రులు యశ్వంత్ కుమార్‌ను పలుమార్లు ఇంటికి రమ్మని పిలిచినా రాలేదు. కేవలం డబ్బులు పంపించమని మాత్రమే యశ్వంత్ కుమార్ తల్లిదండ్రులకు ఫోన్ చేసేవాడని పోలీస్ విచారణలో చెప్పినట్లు సమాచారం. తాజాగా ఆదివారం ఉదయం హైదరాబాద్ నుంచి ఇంటికి చేరుకున్న యశ్వంత్ వచ్చిన వెంటనే తాను అడిగిన డబ్బు ఎందుకు పంపించలేదని, తాను దేవుడినని తాను అడిగినప్పుడు డబ్బు పంపించాలంటూ తల్లితో గొడవపడినట్లు సమాచారం. ఇంట్లోనే పక్క గదిలో స్నానం చేస్తున్న తండ్రి భాస్కర్ ఎందుకు గొడవ పడుతున్నావు అంటూ పక్క గదిలో నుండి బయటకు వస్తున్న క్రమంలో తండ్రిని లోపలికి నెట్టి బయట గడియ పెట్టేశాడు. ఆ తర్వాత తల్లి లక్ష్మీదేవిని కత్తితో గొంతు కోసి హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని వంట రూమ్ నుంచి ఈడ్చుకుంటూ బయట వరండాలో పడేసి తన గదిలోకి వెళ్లి యశ్వంత్ తలుపులు వేసుకున్నాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు ఇంటి వద్దకు వచ్చి తలుపులు పగలగొట్టి యశ్వంత్‌ను అదుపులోకి తీసుకున్నారు.





# సబ్సిడీ శెనగను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి ..

**ముద్దనూరు, అక్టోబర్ 6:**
సబ్సిడీ శెనగలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి అన్నారు. రబీ సీజన్లో రైతులు సెనగ పంటను వేసేందుకు ప్రభుత్వం నుండి 840 క్వింటాల్స్ సెనగలు మంజూరయ్యాయని, వీటిని 25 శాతం సబ్సిడీతో రైతులకు అందజేస్తామని వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనగలు క్వింటాలు పూర్తి ధర రూ.7800 కాగా రాయితీ రూ. 1950 పోను రైతు వాటా రూ.5,850 చెల్లించాలి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం రాయితీ తో రైతులకు శనగలను పంపిణీ చేయుటకు విధి విధానాలను రూపొందించి నట్లు తెలిపారు. ఒక రైతుకు కనిష్ఠముగా 20 కిలోలు చొప్పున గరిష్టంగా 200 కిలోలు చొప్పున విస్తీర్ణం ను బట్టి శనగలను పంపిణీ చేస్తామని ఒకొక్క ప్యాకెట్ 20 కిలోలు బరువు ఉంటుంది అన్నారు .రైతు సోదరులు కావాల్సిన వారు పట్టాదారు పాసు పుస్తకం ,ఆధార్ కార్డ్ తీసుకుని రైతు సేవా కేంద్రములో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అన్నారు.రైతులు తప్పనిసరిగా విత్తనాలు తీసుకుని పంట సాగు చేయాలి అన్నారు.రాయితీ శనగలను దుర్వినియోగం చేయరాదు అన్నారు.త్వరలోనే శనగ విత్తన పంపిణీ రిజిస్ట్రేషన్ తేదీలను ఖరారు చేస్తామని తెలిపారు. డీ క్రిష్ యాప్ అందుబాటులో కి వచ్చిన వెంటనే రిజిస్ట్రేషన్ పక్రియ మొదలుపెట్టిస్తామని వ్యవసాయ అధికారి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.



సూపర్ జీఎస్టఇపై అవాహన కల్పిస్తున్న ఎంపీడీవో వెంగముని రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి

# సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్'పై అవగాహన

## ఎంపీడీవో వెంగముని రెడ్డి.. మాజీ మండల అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి ..

**అట్లూరు, అక్టోబర్ 6:**
'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' కార్యక్రమంలో భాగంగా అట్లూరు మండలంలోని కొండూరు గ్రామం పోలీస్ స్టేషన్ సమీపన బద్వేల్- కడప ప్రధాన రహదారి మెయిన్ రోడ్డు వెంట సత్యనారాయణ కిరాణా దుకాణం, దిమ్మెలు ఫ్యాక్టరీ అధినేత వేముల. వెంకటసుబ్బయ్య వద్ద అట్లూరు మండలం ఎంపీడీవో వెంగమోనిరెడ్డి మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బోవిల్ల. అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జీఎస్టీ 2.0 సంస్కరణల అమలుపై ఆరా తీశారు. అనంతరం జీఎస్టీ తగ్గింపులో వినియోగదారులు పొందుతున్న ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీలు సుబ్బరాయుడు, నాగలక్ష్మి, కన్న, సచివాలయ సిబ్బంది, బత్తల వెంకటసుబ్బయ్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



సూపర్ జీఎస్టఇపై అవాహన కల్పిస్తున్న ఎంపీడీవో వెంగముని రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి

# సిద్దు వెంకటరమణా రెడ్డికి నివాళులు

## వైఎస్ఆర్సీపీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి

**బద్వేలు, అక్టోబర్ 6:**
కోడూరు మండలం మేకవారిపల్లి గ్రామానికి చెందిన బి.కోడూరు మండల మాజీ ఉపాధ్యక్షులు, వైకాపా సీనియర్ నాయకులు సిద్దు బాలసుబ్బా రెడ్డి రెండవ కుమారుడు సిద్దు వెంకటరమణా రెడ్డి విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారు. ఈ విషాదవార్త తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి మేకవారిపల్లికి చేరుకుని మృతదేహానికి పూలమాల అర్పించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో బి.కోడూరు మండల వైఎస్ఆర్సీపీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



సిద్దు వెంకటరమణా రెడ్డికి నివాళులర్పిస్తున్న వైఎస్ఆర్సీపీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి

# అక్రమ టపాసుల నిల్వలపై ఉక్కుపాదం

## *12 టన్నుల స్టాక్ స్వాధీనం*

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 6:**
కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, రానున్న దీపావళి పండుగ నేపథ్యంలో, సబ్-డివిజనల్ పోలీస్ ఆఫీసర్ శ్రీమతి పి. భావన, ప్రొద్దుటూరు 1 టౌన్ ఇన్‌స్పెక్టర్, ప్రొద్దుటూరు 2 టౌన్ ఇన్‌స్పెక్టర్, ప్రొద్దుటూరు రూరల్ ఇన్‌స్పెక్టర్‌లతో కలిసి ప్రొద్దుటూరు పట్టణంలో ఉన్న క్రాకర్ (టపాసుల) గోదాములలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు ప్రకాష్ నగర్, ఆటో నగర్, పొట్టిపాడు రోడ్డులో గల గోదాముల్లో జరిగాయి. తనిఖీల సందర్భంగా, కొన్ని గోదాముల్లో తమ లైసెన్స్ ప్రకారం అనుమతించిన పరిమితికి మించి అదనపు స్టాక్‌ను నిల్వ చేస్తున్నట్లు గుర్తించారు. ఇది పూర్తిగా చట్టవిరుద్ధం. తనిఖీల్లో 12 టన్నుల అదనపు టపాసుల స్టాక్‌ను స్వాధీనం చేసుకున్నారు. వారిపై క్రిమినల్ చర్యలు (నేరపూరిత విచారణ) ప్రారంభించాలని సంబంధిత ఇన్‌స్పెక్టర్లను ఆదేశించారు.

# కమాండర్ వాహనం ఢీకొని భక్తులకు గాయాలు

**తిరుమల, అక్టోబర్ 6:**
తిరుమలలో ప్రమాదం జరిగింది. అదుపుతప్పి డివైడర్‌ను కమాండర్ వాహనం ఢీకొంది. దీంతో శ్రీవారి భక్తులకు గాయాలయ్యాయి. తిరుమల మొదటి ఘాట్ రోడ్ లోని 24వ మలుపు వద్ద ఘటన జరిగింది. గాయపడిన భక్తులను తిరుపతి రూయా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

# ప్రజల అర్జీలు సకాలంలో పరిష్కరించండి

## తహసీల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి.. ఎంపీడీవో సుబ్బారెడ్డి..

**దువ్వూరు, అక్టోబర్ 6:**
సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం నిర్వహించారు. పలువురు అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సంజీవరెడ్డి, ఎంపీడీవో సుబ్బారెడ్డి లు మాట్లాడుతూ మండలంలో ఆయా శాఖల ద్వారా వచ్చే అర్జీలను వెంటనే పరిష్కరించాలని మండల అధికారులకు సూచించారు. ఈ కార్య క్రమంలో పంచాయతీరాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ శివకుమార్, ఉపాధి హామీ ఏపీవో లక్ష్మీనారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ లు సౌజన్య, కళావతి తదితరులు పాల్గొన్నారు.



ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో పాల్గొన్న అధికారులు

# చెన్నై సీజీఎమ్‌పై చర్యలు తీసుకోవాలి

### బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల నిరసన..

**నెల్లూరు, అక్టోబర్ 6:**
చెన్నైలో 13 మంది బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులను సస్పెండ్ చేయడం, వారి ఇంక్రిమెంట్లను కట్ చేయటాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా సోమవారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా నెల్లూరులో బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం జిల్లా కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. చెన్నైలో ఇటీవల సీజీమ్ ఏకపక్షంగా వ్యవహరిస్తూ ఉద్యోగులు ఉద్యోగ సంఘం నాయకులు తమ కోడలు చెప్పుకునేందుకు వెళ్లగా వారిపై సస్పెన్షన్ వేటు వారికి రావలసిన ఇంక్రిమెంట్లను కట్ చేస్తూ తన ఇష్టానుసారంగా ఉద్యోగులపై దాడులు చేయటాన్ని నిరసిస్తూ ఈరోజు ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ ఇ యూ సంఘం జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు, ఎన్ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పిసి రాణి ఎస్ ఎన్ ఈ ఏ సెక్రటరీ చెంగయ్య, గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ సెక్రటరీ రమేష్ బాబు, బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు చాంద్ బాషా పాల్గొన్నారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జిలాని ఖాన్ మాట్లాడుతూ ఒక సిజిఎం ఏకపక్షంగా13 మంది ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ వారి ఇంక్రిమెంట్లు కట్ చేయడం సరైన కాదని దీనిపై ఉద్యోగులు జరిపే పోరాటానికి ఏఐటియుసి తమ పూర్తి సంఘీభావాన్ని తెలియజేస్తూ మీ పోరాటానికి పూర్తిగా అండదండలు అందిస్తుందని తెలిపారు.



నిరసన చేపట్టిన బిఎస్ఎన్ఎల్ ఉద్యోగస్తులు

# పృథ్విరాజ్‌కు జాతీయ ఎన్ఎస్ఎస్ ఉత్తమ వలంటీర్ అవార్డు

**నెల్లూరు, అక్టోబర్ 6 :**
విక్రమసింహాపురి విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ విభాగానికి చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్ ఎం. పృథ్విరాజ్ సామాజిక సేవలో చేసిన విశిష్ట కృషికిగాను ఎన్ఎస్ఎస్ జాతీయ ఉత్తమ వలంటీర్ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డును సోమవారం న్యూ ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము ప్రదానం చేశారు. ఈ వేడుకలో కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడాశాఖ ఉన్నతాధికారులు, వివిధ రాష్ట్రాల యన్ ఎస్ ఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు. విఎస్‌యూ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ విశ్వవిద్యాలయానికి ఇది గర్వకారణం. విద్యార్థులు విద్యతో పాటు సామాజిక సేవలో అంకితభావాన్ని చూపడం విశేషం. పృథ్విరాజ్ సాధించిన ఈ జాతీయ అవార్డు ఇతర యువతకు ప్రేరణగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు. వి.ఎస్.యూ రిజిస్ట్రార్ డా. కే. సునీత మాట్లాడుతూ, "పృథ్విరాజ్ సాధించిన ఈ జాతీయ స్థాయి గౌరవం వి.ఎస్.యూ ప్రతిష్ఠను పెంచింది. విద్యార్థులు విద్యా ప్రగతితో పాటు సామాజిక బాధ్యతల పట్ల చూపుతున్న నిబద్ధత విశ్వవిద్యాలయానికి గర్వకారణం. పృథ్విరాజ్ వంటి యువతే సమాజానికి ఆదర్శం" అని అభినందించారు. కాలేజ్ ప్రిన్సిపాల్ డా.సిహెచ్.విజయ మాట్లాడుతూ, "మా



రాష్ట్రపతి నుంచి ఎన్ఎస్ఎస్ జాతీయ ఉత్తమ అవార్డు అందుకుంటున్న పృథ్వీరాజ్

కళాశాల విద్యార్థి పృథ్వీరాజ్ జాతీయ స్థాయిలో యన్ ఎస్ ఎస్ ఉత్తమ వాలంటీర్ అవార్డును అందుకోవడం గర్వకారణం. ఈ విజయంతో మా కళాశాల ప్రతిష్ఠ మరింత పెరిగింది.విద్యార్థులు విద్యతో పాటు సామాజిక సేవలోనూ అగ్రగాములు కావాలని ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తాము" అని తెలిపారు. యన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. ఉదయ శంకర్ అల్లం మాట్లాడుతూ, "పృథ్విరాజ్ పర్యావరణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి, ఆరోగ్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, అవగాహన కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించారు. ఆయన కృషి యన్ ఎస్ ఎస్ యూనిట్ల ప్రతిష్ఠను జాతీయ స్థాయికి తీసుకెళ్లింది" అని ప్రశంసించారు. జాతీయ అవార్డును స్వీకరించిన అనంతరం శ్రీ ఎం. పృథ్విరాజ్ మాట్లాడుతూ, "ఈ అవార్డు నాకు మాత్రమే కాకుండా మా వి.ఎస్.యూ యన్ ఎస్ ఎస్ యూనిట్ మొత్తానికి దక్కిన గౌరవం. సమాజ సేవలో మరింత కృషి చేస్తూ, గ్రామీణాభివృద్ధి మరియు యువత శ్రేయస్సు కోసం పనిచేస్తాను" అని తెలిపారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ అధికారులు, భోధన, భోధనేత్రర సిబ్బంది యన్ ఎస్ ఎస్ వాలంటీర్లు యన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ లు అతనికి అభినందనలు తెలిపారు.



సామాజిక వేత్త ఐర్ల వెంకట రమణయ్య

# హక్కులపై ప్రజలకు అవగాహన అవసరం

### సామాజిక వేత్త ఐర్ల వెంకట రమణయ్య..

**నెల్లూరు, అక్టోబర్ 6 :**
ప్రజలు హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, న్యాయవాది, సామాజికవేత్త ఇర్ల వెంకటరమణయ్య సోమవారం ప్రకటనలో తెలిపారు.ఏపీ హైకోర్టులోని సీనియర్ న్యాయవాది, మాజీ ఏపీఎస్ఆర్టీసీ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు పి.గోవిందరాజులును ఆత్మీయ పూర్వకంగా కలిసినట్లు తెలిపారు. భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన ప్రాథమిక హక్కులు అని తెలిపారు.హక్కులకి భంగం కలిగినట్లయితే పౌరులు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించి చట్ట ప్రకారం పౌరులు రక్షణ పొందవచ్చు అని తెలిపారు.హక్కులపై ప్రజలు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని కోరారు.

# వార్డుల విభజన అస్తవ్యస్తం

**నెల్లూరు, అక్టోబర్ 6:**
బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలో ఉన్న 20 వార్డులకు మరో ఏడు వార్డులు అదనంగా చేర్చడం జరిగింది. వార్డులను విభజన టౌన్ ప్లానింగ్ అధికారులు బాధ్యత తీసుకున్నారు. వాళ్లు చేసిన విభజన అంతా అస్తవ్యస్తంగా ఉంది సామాన్యులకు అర్థం కాని విధంగా సర్వే నెంబర్లు తో ఈ వార్డు విభజన చేశారు.బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీ పరిధిలో బుచ్చి రెడ్డి పాళెం రెవిన్యూ తో పాటుగా ఇసుక పాలెం రెవెన్యూ కూడాకూడా కలిసి ఉంది. వాళ్ళు ఎక్కడ కూడా ఏ గ్రామం సర్వేనెంబర్ కూడా కనిపించలేదు. సర్వే నెంబర్లకు ఈశాన్యం ఉత్తరం దక్షిణం అంటూ సామాన్యులకు అర్థం కాని విధంగా వార్డ్ విభజన చేశారు. ఎక్కడైనా వార్డులో విభజన చేస్తున్న సమయంలో స్థానికంగా ఉన్న రాజకీయ పార్టీల వారిని పిలిచి ఏరియాల వారీగా ల్యాండ్ మార్కులను గుర్తు చేస్తూ సామాన్యులకు అర్థమయ్యే విధంగా వార్డు విభజన చేయడం జరుగుతుంది. పురందర పురం గ్రామంలో ఉన్న 1270 సర్వే నెంబర్నుకోవడంలో ఎనిమిదో వార్డులో ఉన్నట్టుగా చూపించారు. ప్రభుత్వం వార్డులను క్లాక్ వైస్ గా ఆర్డర్లో విభజించమని జీవో ఉంది కానీ ఇక్కడ అధికారులు ముందు ఎనకాల అడ్డదిడ్డంగా ఎట్ల పెడితే ఎట్లా విభజన చేశారు. కొన్ని ప్రాంతాల్లో వారిచేసిన వార్డు విభజనలో ఓట్లు వందల్లో వస్తే కొన్ని వార్డుల్లో వేలల్లో ఉంటు న్నాయి ఇది అసంబద్ధంగా ఉంది. అందువలన అధికారులు ఈ వార్డు విభజనలను సక్రమంగా చేయవలసిందిగా అఖిలపక్షం తరపున సోమవారం నాడు కమిషనర్ను కలిసి అభ్యంతరాలను అర్జీ రూపంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి నుంచి షేక్ షాహూల్, కాంగ్రెస్ పార్టీ నుండి వింజమూరు వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ నుండి ముత్యాల గురునాథం, చల్లకొలుసు మల్లికార్జునరావు, పొతంశెట్టి శ్రీనివాసులు పాల్గొన్నారు.



కమిషనర్‌ను కలిసి అభ్యంతరాలను అర్జీ రూపంలో అందజేసిన అఖిలపక్ష నాయకులు

# ప్రజలందరి భాగస్వామ్యంతోనే స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర విజయవంతం

### జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ..

**నెల్లూరు, అక్టోబర్ 6 :**
స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదని ప్రజలందరి భాగస్వామ్యంతోనే విజయవంతం అవుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో 2025 స్వచ్ఛత అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విజన్ 2047 లో భాగంగా స్వచ్ఛంద కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు ముఖ్యమంత్రి పది సూత్రాల కార్యక్రమం నిర్దేశించారన్నారు. ఇది కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదని ప్రజలందరూ స్వచ్ఛందంగా భాగస్వాములు అయితేనే తమ తమ పరిసరాలు పరిశుభ్రంగా మారతాయని వివరించారు. గ్రామస్థాయి నుండి వివిధ వర్గాల వారికి స్వచ్ఛత అవార్డులు ప్రకటించడం సంతోషదాయకమని వారి స్ఫూర్తితో మిగతావారు సైతం స్వచ్ఛత కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలన్నారు.తమ తమ ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలనే తలంపు ప్రతి ఒక్కరిలో ఉన్నప్పుడే ఇటువంటి కార్యక్రమాలువిజయవంత మవుతాయన్నారు.
జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ ప్రజలందరి భాగస్వామ్యంతో స్వచ్ఛంద కార్యక్రమంలో జిల్లాను రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.పరిసరాల పరిశు భ్రత ప్రతి ఒక్కరి జీవనశైలిలో భాగమవ్వాలని కోరారు.
కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్య కార్మికుల కృషితోనే పట్టణాలు పరిశుభ్రంగా ఉంటున్నాయన్నారు. వేగంగా పెరుగుతున్న పట్టణీకరణ దృష్ట్యా పరిసరాల పరిశుభ్రతకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ముఖ్యమంత్రి సైతం ప్రతి నెల మూడవ శనివారం





మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే గ్రామాలు పట్టణాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు.నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మన ఊరిని మన ప్రాంతాన్ని ప్రేమించినప్పుడే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలనే అభిప్రాయం కలుగుతుందన్నారు. కష్టపడి పని చేసే వారికి ఇటువంటి అవార్డులతో గుర్తించినప్పుడే మరింత ద్విగుణీకృతమైన ఉత్సాహంతో పనిచేస్తారన్నారు. ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్నిమొక్కుబడిగా కాకుండా ఉద్యమ స్ఫూర్తితో పనిచేసినప్పుడే ఫలితాలు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నందన్, డిపిఓ శ్రీధర్ రెడ్డి,డీఈవో బాలాజీ రావు, డిఆర్డిఏ పిడి నాగరాజ కుమారి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ విజయ భాస్కర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



చేజర్ల వెంకటేశ్వర్‌ను సన్మానించిన మన్యం పెంచలనాయుడు

# చేజర్లని సత్కరించిన మన్నెం

**నెల్లూరు, అక్టోబర్ 6:**
ఆంధ్రప్రదేశ్ కనీస వేతన సలహా మండలి డైరెక్టర్ గా మన్నెం పెంచల నాయుడు నియమితులైన సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఇదే సందర్భంలో చేజర్ల వెంకటేశ్వర రెడ్డి మన్నెం పెంచల నాయుడు ను సాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# అర్జీదారుల సంతృప్తే ప్రధాన లక్ష్యం

### ప్రతి అర్జీని జాప్యం లేకుండా నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలి..
### జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా..

**నెల్లూరు, అక్టోబర్ 6 :**
అర్జీదారులు సంతృప్తిచెందేలా ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లతో పాటు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్వో విజయకుమార్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, డ్వామా పీడీ గంగా భవాని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీల పట్ల జాప్యం లేకుండా ప్రతి అర్జీని నిర్ణీత గడువులోపు పరిష్కరించా లన్నారు.ఏ శాఖ పరిధిలో కూడా అర్జీలు పెండింగ్లో ఉండకూడదన్నారు. ప్రతిరోజూ తమ లాగిన్‌లలో అర్జీలను స్టేటస్ పరిశీలించి వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు.



అర్జీదారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న వై రంగయ్య నాయుడు

# సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్

**నెల్లూరు, అక్టోబర్ 6 :**
ముత్తుకూరు రోడ్డు పి ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో ఈనెల 8వ తేదీన సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ఆంధ్ర చాంబర్ ఆఫ్ కామర్స్ సంస్థ చైర్మన్ వై.రంగయ్య నాయుడు పేర్కొన్నారు.జర్నలిస్టు భవన్ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రత్యేక అతిథులుగా జిల్లా కలెక్టర్, గౌరవ అతిథులుగా జీఎస్టీ జాయింట్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ లు పాల్గొనున్నట్లు తెలిపారు.నెల్లూరు జిల్లా సేల్స్ ట్యాక్స్ బార్ అసోసియేషన్ నిర్వహిస్తున్న ఈ సమావేశానికి తమ కామర్స్ తరపున సంఘీభావం ప్రకటిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని ప్రతి వ్యాపార సంఘాలు, వ్యాపారవేత్తలు ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలోఆ కామర్స్ సభ్యులు ఎస్వి.రమేష్ బాబు,ఎం బాల రామానాయుడు, కే.సాయికుమార్, జేవి.సుబ్బారావు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

### యూరియా నిల్వలపై ప్రత్యేక దృష్టి
### ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నంబర్ 83310 57285 ఏర్పాటు
### జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా..

**నెల్లూరు, అక్టోబర్ 6 :**
జిల్లాలో నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని, నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువులను పూర్తిగా అరికట్టేందుకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అంతర్గత తనిఖీ బృందాలను నియమించినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు సంబంధించి నకిలీ విత్తనాలు,ఎరువులు, అక్రమ యూరియా నిల్వలపై ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తుందని, ఎవరైనా అక్రమాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. ఈ సమస్యలపై ఫిర్యాదులు ఉన్నట్లయితే అన్నదాతలు వెంటనే జిల్లా వ్యవసాయ శాఖ టోల్‌ఫ్రీ నంబర్ 83310 57285 కు ఫోన్ చేసి తెలియజేయాలని సూచించారు. జిల్లాలో కల్తీ విత్తనాలు,అక్రమ యూరియా నిల్వలపై ప్రత్యేక బృందాలు తనిఖీలను ముమ్మరం చేసినట్లు ఆయన చెప్పారు. ఈ ప్రత్యేక బృందాలు క్రమపద్ధతిలో డీలర్లు, గోదాములు, స్టాక్ పాయింట్లలో యూరియా సరఫరా, నిల్వలు, వినియోగంపై సమగ్ర స్టాక్



వెరిఫికేషన్‌నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పరిశ్రమలకు అక్రమ రవాణా,అనధికార వినియోగాన్ని అరికట్టడం, క్రమం తప్పకుండా ఫీల్డ్ స్థాయి తనిఖీలు చేయడం, వ్యవసాయ అధికారులను సమన్వయం చేస్తూ పర్యవేక్షణ చేయడం ఈ ప్రత్యేక బృందాలను ప్రధాన లక్ష్యంగా ఆయనచెప్పారు. జిల్లాలోని రైతులకు సమయానుకూలంగా నాణ్యమైన ఎరువులు అందేలా ప్రత్యేక దృష్టిపెట్టినట్లు చెప్పారు.
యూరియా దుర్వినియోగం మాత్రమే కాకుండా,ఎరువులు, పురుగుల మందులు,విత్తనాలలో కల్తీ లేదా అవకతవకలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హిమాన్షు శుక్ల హెచ్చరించారు.ఉల్లంఘనలకు పాల్పడిన డీలర్ల లైసెన్సులు రద్దు చేయడం, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ శుక్లా అన్నారు.

# జీఎస్టీ తగ్గింపుపై అవగాహన సదస్సు

**అమరాపురం, అక్టోబర్ 6:**
అమరాపురం వ్యవసాయ కార్యాలయం ఆవరణలో సోమవారం జీఎస్టీ తగ్గింపుపై మండల వ్యవసాయ అధికారి మంజునాథ్, ఎంపీడీవో రామారావు ఆధ్వర్యంలో మాజీ జెడ్పిటిసి నర్సింహమూర్తి, ప్రధాన కార్యదర్శి నాగరాజు, మండల వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గణేష్, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, నాగోనపల్లి రైతు యువ నాయకుడు మంజునాథ్ రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ పరికరాలు, పనిముట్లు, ట్రాక్టర్లు తదితర వాటిపై జిఎస్టి ని తగ్గించామన్నారు. వ్యవసాయ యాంత్రికరణ పరికరాలపై గతంలో 12 శాతం జీఎస్టీ విధిస్తుండగా ఇది 7 శాతం తగ్గి ఇకనుంచి 5 శాతం మాత్రమే జీఎస్టీ వసూలు చేయడం జరుగుతుందని దీంతో రైతులు ఎంతో మేలు జరుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకుడు మారుతీ ప్రసాద్, వి ఏ ఏ లు రాఘవేంద్ర, సౌజన్య, మహాలక్ష్మి, మోహన్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది హనుమక్క, లీలావతి, నాగరాజు ,లక్ష్మీనరసప్ప, సునీత,



రైతులకు అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయ అధికారి మంజునాథ్, ఎంపీడీవో రామారావు

చైత్ర, మేఘ శ్రీ, దేవిరమ్మ, ప్రసన్న, నారాయణప్ప, మండల డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, మాజీ సర్పంచ్ శకునప్ప, రఘు, మంజునాథ్ మహాలింగప్ప, రామచంద్రప్ప, చెన్నప్ప రైతులు పాల్గొన్నారు.



నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయ కుమార్ . మండల వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గణేష్. రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న పాల్గొన్న రైతులు

# ఎర్రచందనం స్మగ్లరుకు మూడేళ్లు జైలు శిక్ష

**తిరుపతి , అక్టోబర్ 6 :**
ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లరు టి.సురేష్‌కు మూడేళ్లు జైలు శిక్షతో పాటు రూ. 20 వేలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి తీర్పు నిచ్చారు. తిరుపతి జిల్లా కె. వి. బి. పురం మండలం నిషేదిత రిజర్వు ఫారెస్ట్ పరధిలో ఎర్రచందనం చెట్ల కోసం అడవుల్లోకి ప్రవేశించి, ఎర్ర చందనం దుంగలను తమిళనాడుకి తరలించే క్రమంలో పిచ్చాటూరు మండలంలో టి.సురేష్ అరెస్టయ్యాడు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలుగూరి అమర నారాయణ ద్వారా పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు అతనిని చిత్తూరు జిల్లా జైలులో అప్పగించారు. ఆంధ్రప్రదేశ్ లోని కె. వి. బి. పురం మండలం శేషాచలం రిజర్వు ఫారెస్టులోని అతి విలువైన సహజ సంపద ఎర్రచందనం చెట్లను నరికేందుకు అడవిల్లోకి అక్రమంగా ప్రవేశించడానికి ప్రయత్నించే నేరస్తులకు ఇది ఒక హెచ్చరిక అవుతుందని తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు. పేర్కొన్నారు.

# భ్రూణ హత్యలను నివారించాలి

### ఆర్డీవో వంశీకృష్ణ ..

**నెల్లూరు, అక్టోబర్ 6 :**
సమాజంలో భ్రూణ హత్యలు నివారించి ఆడ మగ శిశువుల మధ్య వివక్షతను విడనాడాలి అని కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి వంశీకృష్ణ పేర్కొన్నారు .బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు ఆర్డిఓ చాంబర్లో లింగ నిర్ధారణ నిషేధిత చట్టం కావలి డివిజన్ సలహా కమిటీ తో సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆర్డిఓ మాట్లాడుతూ భేటీ బచావో భేటీ పడావో ఆడపిల్లలను చదివిద్దాం రక్షిద్దాం దీని కొరకు సమాజంలోని అందరూ కృషి చేయాలని తెలియపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ .బ్రిజిత ,సిడిపిఓ సౌజన్య , ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. అనూష,రెండవ పట్టణ ఎస్ఐ బాష తదితరులు పాల్గొన్నారు .





క్లస్టర్ ఇంచార్జ్ సురేంద్ర నాయుడును పరామర్శిస్తున్న పరిటాల శ్రీరామ్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి , మడకశిర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రత్నశ్రీ చంద్రశేఖర్ గుప్తా

# కార్యకర్తల క్షేమమే ముఖ్యం

## క్లస్టర్ ఇన్‌చార్జికి ధైర్యం చెప్పిన పరిటాల శ్రీరామ్...

**బత్తలపల్లి, అక్టోబర్ 6 :**
కష్టకాలంలో అండగా నిలబడేదే నిజమైన నాయకత్వం. బత్తలపల్లి మండల క్లస్టర్ ఇన్‌చార్జి, పార్టీ ముఖ్య నాయకులు సురేంద్ర నాయుడు కిడ్నీ ఆపరేషన్ అనంతరం విశ్రాంతి తీసుకుంటుండగా, ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ ఈ రోజు వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. సురేంద్ర నాయుడు ఆరోగ్య పరిస్థితిని ఆప్యాయంగా అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. పార్టీ కోసం నిరంతరం శ్రమించే కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా శ్రీరామ్ భరోసా ఇచ్చారు. ఈ పరామర్శలో పరిటాల శ్రీరామ్ వెంట ధర్మవరం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ముల్లగూరు అయ్యప్ప, యర్రాయపల్లి సుబ్బరాయుడు, సులేమాన్ పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



కట్టకిందపల్లిలో వడ్డే ఓబన్న చిత్రపటానికి పూజలు నిర్వహించిన వడ్డే సోదరులు

# ఘనంగా రేనాటివీరుడు వడ్డే ఓబన్న వర్ధంతి

## బ్రిటిష్ సైన్యంతో వీరోచిత పోరాటం..

**బత్తలపల్లి, అక్టోబర్ 6:**
తొలి స్వాతంత్ర్య సమరయోధులు, రేనాటి వీరుడు వడ్డే ఓబన్న వర్ధంతి వేడుకలను మండలంలోని బత్తలపల్లి, వెంకటగారిపల్లి, కట్టకిందపల్లి గ్రామాలలో వడ్డెర సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఓబన్న చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, పూలమాలలు వేసి, కొబ్బరికాయలు సమర్పించారు.?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బ్రిటీష్ ప్రభుత్వం ప్రజల నుంచి బలవంతంగా శిస్తు వసూలు చేస్తుండగా, దానికి వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడిన తొలి స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న అని కొనియాడారు. అలాంటి గొప్ప వ్యక్తి తమ కులంలో జన్మించడం తమకు గర్వకారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు మంజుల రమణ, గోగుల సన్నపెద్దన్న, రాజు, ప్రసాద్, సంజీవరాయుడు, డీలర్ ఆదెప్ప, వెంకటరాముడు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యసనాలకు దూరంగా ఉంటేనే అభివృద్ధి

## సీఐ శ్యాంరావు ..

**ముదిగుబ్బ, అక్టోబర్ 6:**
ముదిగుబ్బ మండలంలోని మంగళమడక గ్రామంలో సోమవారం రాత్రి ముదిగుబ్బ రూరల్ సీఐ శ్యామ్ రావు పట్నం పోలీస్ స్టేషన్ ఎస్ఐ జయరాం నాయక్ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అందరూ వ్యసనాలకు దూరంగా ఉంటే ఇల్లు తద్వారా గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. మట్కా, పేకాట, కోడి పందాలు, తాగుడు తదితర వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఫ్యాక్షన్, గొడవలు, కక్షలు కార్పన్యాలకు దూరంగా ఉండి పిల్లల విద్యార్థికి పాటుపడాలన్నారు. పిల్లలకు మనం ఇచ్చే ఆస్తి చదివేనని పేర్కొంటూ చదువు తో వచ్చే విలువగూర్చి వివరించారు. అదేవిధంగా సైబర్ నేరాలు, ఫోక్స్, శక్తి యాప్ తదితర వాటి గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలతోపాటు పట్నం పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ శ్యాంరావు

# వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్వహణ బాధ్యతల అప్పగింత

## ఆర్యవైశ్య సంఘానికి అప్పగింత.. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల ..

**అమరాపురం, అక్టోబర్ 6:**
మండల కేంద్రంలోని శ్రీ ప్రసన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి, నిర్వహణ తదితర పూర్తి బాధ్యతలను దేవదాయ శాఖ నుండి ఆర్యవైశ్య సంఘానికి అప్పగించే కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. దేవదాయ శాఖ అధికారి నరసింహరాజు సమక్షంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, కార్యదర్శి చంద్రశేఖర్ గుప్తా తదితరులకు సంబంధిత నకలు పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ప్రత్యేక పూజలు పాల్గొని అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వీరశైవ కళ్యాణమండపంలో ఏర్పాటుచేసిన సమావేశం నందు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ గత పాలకుల స్వార్థ రాజకీయాల కారణంగా శిథిలావస్థకు చేరుకున్న సందర్భంగా ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలో భాగంగావెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి బాధ్యతలను ఆర్యవైశ్య సంఘం వారికిఅప్పగించినట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా దేవాలయానికి ప్రభుత్వంతో పాటు టిటిడి బోర్డు ద్వారా కూడా ఆర్థిక సహాయ సహకారాలను అందించి ఆదుకుంటామని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఆర్యవైశ్యుల విన్నపం మేరకు చింత పండు మార్కెట్ ని కూడా ఏర్పాటుకు సహకరిస్తామన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ ఎన్నికల హామీల భాగంగా ఇచ్చిన వాగ్దానం ప్రకారం దేవాలయ బాధ్యతలను ఆర్యవైశ్యులకు అప్పగించడం జరిగిందని ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్న దేవాలయ పునర్నిర్మాణ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి దైవ కార్యాలను చేపట్టాలని ఆయన పేర్కొన్నారు.
అదేవిధంగా అమరాపురం మండల వ్యాప్తంగా ప్రజలను కలుపుకొని దేవాలయాన్ని సుందరంగా నిర్మించాలని ఆయన పేర్కొన్నారు. 150 సంవత్సరాలు చరిత్ర కలిగిన దేవాలయాన్ని గత ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు నిర్వీర్యం చేశారని దీన్ని పున ఆర్యవైశ్యులకు అప్పగించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేసినట్లు ఆయన పేర్కొన్నారు.అనంతరం ఆర్యవైశ్య సంఘం మరిచే విచ్చేసిన ప్రముఖులకు ఘనంగా సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఆనిమేటర్లు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అధ్యక్షులు పద్మక్క, ఉపాధ్యక్షులు నాగరాజు, కోశాధికారి గౌరమ్మ అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లక్ష్మీనరసింహం, ఎంపీడీవో రామారావు, దేవదాయ శాఖ ఈవో నరసింహారాజు, మాజీ జడ్పిటిసి నరసింహమూర్తి, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, జడ్పిటిసి పి ఆర్ నరసింహమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్,, కృష్ణమూర్తి, చెన్నప్ప, తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, మారుతి ప్రసాద్, దాదా , నాగోనపల్లి మంజునాథ్,మాజీ ఎంపీపీ రామిరెడ్డి, ,డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి ,ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, గొల్ల మారనపల్లి రామచంద్రప్ప, కుమార్ స్వామి, తిప్పజ్జ మాజీ ఎంపీటీసీ శివకుమార్, డీలర్లు నాగరాజ్,పంచాయతీ కన్వీనర్లు చంద్ర, టిడిపి నాయకులు రామన్న, గోవిందప్ప, నాగరాజు, తమ్ముడే పల్లి ఆర్యవైశ్య సంఘం నాయకులు రాము, మంజు, శ్రీధర్, మంజునాథ్ ,రాజు, వాదిరాజ్, వేణు,సిద్దేశ్వర, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రత్నశ్రీ చంద్రశేఖర్ గుప్తా, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి సన్మానం చేస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు


ఆనిమేటర్ల సమస్యల డిమాండ్ వినతి పత్రం అందజేశారు

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి కృషి

## ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు.. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి..

**అమరాపురం, అక్టోబర్ 6:**
అమరాపురంలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. సోమవారం సాయంకాలం ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి స్వాగతం పలికారు, శాలువాలు, పూలమాలతో సన్మానం చేశారు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం ఆలయ కమిటీ సభ్యుల తో ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఆలయ అభివృద్ధికి సహకారం దించాలని ఆర్యవైశ్య సంఘం సభ్యులు కోరారు. అమరాపురం చెరువు వద్ద వెలసిన వీరభద్రేశ్వర స్వామి శిథిలావస్థకు చేరుకుందందున వీరసేవ ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు, మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, తెలుగుదేశం పార్టీ మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, మండల డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, ఉపాధ్యక్షుడు అను ఫోటో స్టూడియో హనుమంతు, సీనియర్ నాయకుడు మారుతి ప్రసాద్, నాగోనపల్లి మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.


లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం విశిష్టతను తెలుసుకుంటున్న దృశ్యం


శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

# ఎంజేపీ స్కూళ్ల అభివృద్ధికి సహకరించండి

## కేంద్రమంత్రి రాందాస్ అథవాలేతో మంత్రి సవిత

**విజయవాడ, అక్టోబర్ 6:**
రాష్ట్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలల(ఎంజేపీ స్కూళ్లు) అభివృద్ధికి సహకరించాలని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారిత శాఖ సహాయమంత్రి డాక్టర్ రాందాస్ అథవాలేను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత కోరారు. రాష్ట్రంలో డి.ఎన్.టి. కులాల లబ్ధిదారులు వివిధ స్వయం ఉపాధి పథకాల కోసం దరఖాస్తులు చేసుకున్నారని, వాటికి కూడా పరిష్కారం చూపాలని కోరారు. విజయవాడలోని ఓ హోటల్లో కేంద్రమంత్రి డాక్టర్ రాందాస్ అథవాలేను మంత్రి సవిత సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీలకు సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో ఎంజేపీ స్కూళ్ల అభివృద్ధికి రూ.66 కోట్లు మంజూరు చేయాలని కోరారు. స్వయం ఉపాధి కోసం డి.ఎన్.టి కులాల లబ్ధిదారులు 3,700లకు పైగా దరఖాస్తులు చేసుకున్నారని, వాటికి కూడా పరిష్కారం చూపాలని కోరారు. ఈ రెండింటితో పాటు పలు వినతులను కేంద్రమంత్రికి అందజేశారు. మంత్రి సవిత వినతులపై కేంద్రమంత్రి రాందాస్ అథవాలే సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రి సవిత వెంట రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్ సత్యనారాయణ, అధికారులు ఉన్నారు.

# బొగ్గలపల్లి గ్రామస్తులకు శుద్ధ జలం

## వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన సత్యసాయి భక్తాదులు ..

**నల్లమాడ, అక్టోబర్ 6:**
నల్లమాడ మండల పరిధిలోని బొగ్గలపల్లి గ్రామ ప్రజలకు సత్య సాయి భక్తాదుల సహాయ సహకారాలతో తాగేందుకు మినరల్ వాటర్ అందుతోంది. సత్య సాయి భక్తాదులైన మలేషియా కు చెందిన మహేందర్ ఆరుముగం అత్యాధునిక శుద్ధ జల కేంద్రాన్ని గ్రామానికి వితరణ చేశారు. గ్రామానికి చెందిన సత్యసాయి భక్తుడు మోపురి సురేష్ చొరవతో గ్రామంలో విదేశీయులు శుద్ధ నీటి జల కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. తమ గ్రామానికి శుద్ధ నీరు కావాలని సత్యసాయి సెంట్రల్ ట్రస్టీ రత్నాకర్ రాజు సహకారంతో తమ గ్రామ శుద్ధ జలం అందుతున్నాయని సురేష్ తెలిపారు. ఎన్నో ఏళ్లుగా తమ గ్రామ ప్రజలు సరైన తాగునీరు లేక ఇబ్బందులు పడే వారన్నారు. ప్రస్తుతం ఆ సమస్య తీరిందని హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు మంచి తాగునీరు అందించేందుకు మినరల్ వాటర్ ప్లాంట్ కోసం తన స్థలాన్ని ఇచ్చిన మోపిరి సురేష్ ను సత్యసాయి భక్తులు, గ్రామ ప్రజలు అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి భక్తాదులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..


వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న విదేశీయులు


వాటర్ ప్లాంట్ వద్ద విదేశీబృందం. వాటర్ ప్లాంట్ అందజేసిన వారిని ఆహ్వానిస్తున్న మోపురి సురేష్



సూపర్ జీఎస్‌టి సూపర్ సేవింగ్స్ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న దృశ్యం

# జిఎస్టి అమలుపై అవగాహన

## ఎంఈఓలు కృష్ణమూర్తి రాజు, చంద్రశేఖర్ నాయుడు.. ప్లకార్డులను ప్రదర్శించిన జడ్పిటిసి ఉమేష్..

అగళి, **అక్టోబర్ 6:**
ఇటీవల కేంద్రప్రభుత్వం పలు వస్తువులపై జిఎస్‌టి తగ్గించడంపై మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారుల ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈఓలతో పాటు జడ్పిటిసి ఉమేష్ ప్లకార్డులు చేత పట్టుకొని విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎం ఇ ఓ లు మాట్లాడుతూ ఏఏ వస్తువుల పైన జిఎస్టి ఎంత శాతం తగ్గిందో విద్యార్థులకు వివరించారు. కిరాణా వస్తువుల పైన 13 శాతం వరకు జీఎస్టీ పొదుపు, రోజువారి నిత్యావసరాలు పైన 13 శాతం వరకు పొదుపు,ఆరోగ్య,జీవిత బీమాపైన 18 శాతం వరకు పొదుపు,చేయవచ్చని అన్నారు.దుస్తులు పాదరక్షలు ఏడు శాతం వరకు పొదుపు, స్టేషనరీ పై ఏడు శాతం వరకు పొదుపు,మందులు పైన ఏడు శాతం వరకు పొదుపు, చేయడానికి అవకాశం ఉందన్నారు.ప్రతి పేద మధ్యతరగతి కుటుంబానికి 15000 వరకు ఆదా అవుతుందని తెలియజేశారు. అలాగే విద్యార్థులు తల్లిదండ్రులకు బంధువులు మిత్రులకు ప్రతి ఒక్కరికి జి ఎస్ టి అమలుపై తెలియజేయాలని సూచించారు.ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు కృష్ణమూర్తి రాజు,చంద్రశేఖర్ నాయుడు, పాఠశాల ఉపాధ్యాయబృందం, జెడ్పిటిసి ఉమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు భూతరాజు, నాయకులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పాతపట్నం అభివృద్ధికి ఎంజీఆర్ అంకితభావం

**ఏడాదిన్నరలోనే ఆర్థిక, సామాజిక, మౌలిక రంగాల్లో నూతన దిశ..**
**ఏడాదిన్నరలోనే అపూర్వమైన ప్రగతి..**
**ముఖ్యమంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు..**
**ఎమ్మెల్యే మామిడి గోవిందరావు..**

**పాతపట్నం, అక్టోబర్ 6:**
పాతపట్నం నియోజకవర్గం గత కొంతకాలంగా అభివృద్ధి దిశగా వేగంగా పయనిస్తోంది. ముఖ్యంగా ప్రస్తుత శాసనసభ్యుడు మామిడి గోవిందరావు (ఎంజీఆర్) నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రారంభించిన అభివృద్ధి ప్రణాళికలు స్పష్టమైన ఫలితాలు ఇస్తున్నాయి. గ్రామీణ మౌలిక సదుపాయాలు, వ్యవసాయ అభివృద్ధి, విద్యా రంగం, మహిళా సంక్షేమం ఈ నాలుగు కీలక అంశాల్లో గణనీయమైన పురోగతి సాధించారని విశ్లేషకులు చెబుతున్నారు.

**అభివృద్ధికి నిధుల ప్రవాహం..**
ఎంజీఆర్ ప్రతినిధిగా ఉన్న ఏడాదిన్నర కాలంలో పాతపట్నం నియోజకవర్గానికి ఎన్నడూ లేని స్థాయిలో ప్రభుత్వ నిధులు మంజూరయ్యాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రత్యేక ఆసక్తితో సీఎంఆర్ఎఫ్ నిధుల రూపంలో సుమారు మూడు కోట్ల రూపాయల సహాయాన్ని అందజేశారు. ఈ నిధులు రోడ్ల మరమ్మతులు, పాఠశాల భవనాలు, తాగునీటి పథకాలు, విద్యుత్ సదుపాయాల మెరుగుదల వంటి అనేక పనుల కోసం వినియోగంలోకి వచ్చాయి.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

**ప్రజలలో విశ్వాసం – సేవలో పారదర్శకత..**
ఎంజీఆర్ ప్రజా ప్రాతినిధ్యం అంటే కేవలం పదవి కాదు. బాధ్యత అని నమ్ముతారు. అందుకే నియోజకవర్గ ప్రజలతో ప్రత్యక్ష సంబంధం కొనసాగిస్తూ సమస్యలను ప్రత్యక్షంగా వినడం ఆయన అలవాటు. ప్రజా నిధులు ఎలా ఖర్చవుతున్నాయి అనే వివరాలను పౌరులకు వివరించడం ద్వారా ప్రజల్లో విశ్వాసాన్ని పొందారు.

**మహిళా, ఆటో కార్మిక సంక్షేమంపై దృష్టి..**
మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఆటో డ్రైవర్లకు 15,000 ఆర్థిక సహాయం వంటి పథకాలు పాతపట్నం ప్రజల జీవితాల్లో సానుకూల మార్పును తెచ్చాయి. ఈ పథకాలపై మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి చేసిన విమర్శలపై మామిడి గోవిందరావు ఘాటుగా స్పందించారు. "విమానాల్లో తిరిగే వారికి, ప్రజల జీవితంలో ఉన్న కష్టాలు కనిపించవు. కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తోంది" అని ఆయన వ్యాఖ్యలు ప్రజల్లో చర్చనీయాంశమయ్యాయి.

**ప్రజల ప్రేమే నా బలం..**
ఎంజిఆర్ "నాకెప్పుడూ అవినీతి సొమ్ము, బ్లాక్ మనీ లేదు. ప్రజల ఆశీర్వాదమే నా సంపది" అని స్పష్టం చేశారు. ఆయన మాటల్లో కనిపించే ఆత్మవిశ్వాసం, సేవాభావం ఆయన రాజకీయ ప్రయాణానికి ఆధారస్తంభాలు. ప్రజలు చేసిన సేవలను గుర్తించి ఆయనను ఎమ్మెల్యేగా ఎన్నుకోవడం, ఆయన దానిని ప్రజా సేవలో మార్చడం–ఇది పాతపట్నం రాజకీయాల్లో ఒక నూతన సంస్కృతి ప్రారంభమని విశ్లేషకులు అంటున్నారు.

**రెడ్డి శాంతిపై ఘాటు విమర్శలు..**
మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఢిల్లీ నుంచే ప్రభుత్వం పై ప్రకటనల రూపంలో విమర్శలు చేయడాన్ని ఎంజీఆర్ కఠినంగా తప్పుపట్టారు. "ఇక్కడ ప్రజలతో ఉండి కష్టాలు చూసేవారికే మాట్లాడే హక్కు ఉంటుంది. పాతపట్నం ప్రజలు ఇప్పుడు అభివృద్ధిని చూస్తున్నారు. అవినీతిని కాదు" అని ఆయన వ్యాఖ్యానించారు.

ఎంజీఆర్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పాతపట్నం నియోజకవర్గానికి నిధుల ప్రవాహం, అభివృద్ధి ప్రాజెక్టుల వేగం, ప్రజల విశ్వాసం అనే మూడు రంగాల్లో స్పష్టమైన మార్పును తీసుకొచ్చింది. గత పాలనలో ఆగిపోయిన అనేక ప్రాజెక్టులు మళ్లీ ప్రారంభమవడం, రోడ్డు పనులు పూర్తి కావడం, విద్యా సంస్థల్లో వసతి సదుపాయాల పెంపు – ఇవన్నీ ఎంజిఆర్ శ్రద్ధకు నిదర్శనం. ప్రజా సేవలో పారదర్శకత, అభివృద్ధిలో వేగం అనే రెండు సూత్రాలతో ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాతపట్నం అభివృద్ధికి కొత్త నిర్వచనాన్ని రాశారు. వైసీపీ పాలనలో అవినీతి దోచుకోడాలతో సాగితే దానికి భిన్నంగా, కూటమి పాలనలో పాతపట్నం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని ఆయన అన్నారు.


శిథిలావస్థకు చేరిన కల్వర్టు

# రూ .89 లక్షలతో కడపలవాని గెడ్డపై వంతెనకు ప్రతిపాదనలు

**ఆర్ అండ్ బి డిఇ సాగర్ ..**

**ఎల్ఎన్ పేట, అక్టోబర్ 6:**
లక్ష్మీనర్సుపేట మండలంలోని దబ్బపాడు గ్రామ సమీపంలో కడపలవాని గెడ్డపై 89 లక్షల రూపాయలతో వంతెన నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఆర్ అండ్ బి డిఇ సాగర్ తెలిపారు.సోమవారం శిథిలావస్థ కల్వర్టు ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు ఉధృతి నీటి ప్రవాహం తో రాకపోకలకు ఆటంకం ఏర్పడింది.దీంతో వాహనాలు రాకపోకలు తాత్కాలిక మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా వంశధార నదీ పై కొమనాపల్లి వద్ద వంతెన నిర్మాణం తో ఈ రహదారికి ప్రాధాన్యత పెరిగింది.దబ్బపాడు నుండి తెలికిపెంట గ్రామం గుండా లక్ష్మీనర్సుపేట, హిరమండలం ప్రజలు టెక్కలి, నరసన్నపేట, కోటబొమ్మాళి మండలాలు వెళ్ళేందుకు చాలా అనుకూలంగా ఉంటుంది. వీటి దృష్ట్యా త్వరితగతిన వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


వంతెనను పరిశీలిస్తున్న ఆర్ అండ్ బి డిఇ సాగర్

# జీఎస్టీ తగ్గింపుతో గ్రామీణ వ్యాపారాలకు కొత్త ఊపిరి

**రైతులకు లాభదాయకం నెక్ట్స్ జెన్ జీఎస్టీ 2.0 ..**
**ప్రజాసేవలో పారదర్శకత..**
**అభివృద్ధిలో వేగం..**
**నెక్ట్స్ జెన్ జీఎస్టీ 2.0 ద్వారా గ్రామీణ వ్యాపారాలకు కొత్త దిశ ..**
**తీమరలో "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" కార్యక్రమం..**
**ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ..**

**పాతపట్నం, అక్టోబర్ 6:**
గ్రామీణ వ్యాపారాలకు కొత్త ఊపిరిఅని, రైతులకు లాభదాయకమైన నెక్ట్ జెన్ జీఎస్టీ 2.0 అని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. పాతపట్నం నియోజకవర్గంలోని తీమర గ్రామంలో "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు (ఎంజీఆర్) పాల్గొని గ్రామ ప్రజలతో మమేకమయ్యారు. గ్రామస్థులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంజీఆర్ మాట్లాడుతూ ప్రజాసేవలో పారదర్శకత – అభివృద్ధిలో వేగం కూటమి ప్రభుత్వం ప్రత్యేకత అన్నారు. దేశవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నెక్ట్స్ జెన్ జీఎస్టీ 2.0 సంస్కరణలు గ్రామీణ వ్యాపారాలు, రైతులను ఒక మలుపు తిప్పుతాయన్నారు. పన్ను సేకరణలో పారదర్శకత, వ్యాపార సౌలభ్యం, అభివృద్ధి వేగం ఁ ఈ మూడు లక్ష్యాలతో ప్రభుత్వం ఈ సంస్కరణలను అమలు చేస్తోందన్నారు. రైతులకు ఉపయోగపడే విధంగా 18 శాతం పన్నును 12 శాతానికి తగ్గించి, వ్యవసాయ పనిముట్లపై రాయితీలు కల్పించడం గొప్ప నిర్ణయమని తెలిపారు. ఈ విధానం ద్వారా రైతులు తక్కువ వ్యయంతో అధునాతన యంత్రాలను సులభంగా పొందగలరని అన్నారు. "సూపర్ జీఎస్టీ కేవలం వ్యాపార రంగానికే కాకుండా సామాన్యుల జీవితాల్లోనూ మార్పు తీసుకువస్తుంది. పేద, మధ్యతరగతి వర్గాలకు ఇది నిజమైన సూపర్ గిఫ్ట్" అని అభివర్ణించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ సంస్కరణతో ప్రతి వస్తువుపై సరైన పన్ను విధానం అమలులోకి వస్తుందని, అతి పన్నులు చెల్లించే పరిస్థితి తగ్గుతుందని వివరించారు.


నెక్ట్స్ జెన్ జీఎస్టీ 2.0 పై అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

గత వైసీపీ పాలనలో ట్రూ అప్ ఛార్జీలు పేరుతో ప్రజలపై భారీ విద్యుత్ బిల్లుల భారం మోపగా, కూటమి ప్రభుత్వం మాత్రం ట్రూ డౌన్ విధానం ద్వారా విద్యుత్ ఛార్జీలను తగ్గించి సామాన్యులకు ఊరట కల్పించిందని ఎంజీఆర్ తెలిపారు. ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.గ్రామీణ వ్యాపారవేత్తలు, రైతు బజార్లు, చిన్న వ్యాపారులు కూడా ఈ జీఎస్టీ 2.0 సిస్టమ్ ద్వారా లాభపడగలరని ఎంజీఆర్ పేర్కొన్నారు. ఈ కొత్త వ్యవస్థతో వ్యాపార నిర్వహణ సులభతరం అవుతుందని, పన్ను చెల్లింపుల్లో ఇబ్బందులు తగ్గుతాయని వివరించారు. గ్రామీణ అభివృద్ధి పథంలో వ్యాపారులు ముందుకు సాగాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం గ్రామ ప్రజలతో ఎమ్మెల్యే మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.


నెక్ట్స్ జెన్ జీఎస్టీ 2.0 పై అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

## మంత్రి రాంప్రసాద్ రెడ్డిపై అసత్య పోస్టులు

**టీడీపీ ఫిర్యాదు**

**రాయచోటి, అక్టోబర్ 6:**
మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డిపై సోషల్ మీడియా, ఫేస్‌బుక్‌లో అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. సోమవారం రాయచోటి సీఐ బి. వి చలపతికి టీడీపీ పట్టణ అధ్యక్షులు బోనుమల ఖాదర్ వలి, స్థానిక నాయకులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఁ "మంత్రి పై నిరాధారమైన, తప్పుడు ఆరోపణలు చేయడం సహించమని, ఇటువంటి పోస్టులు పెట్టేవారి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం" అని తెలిపారు.

## పల్నాడు జిల్లాలో యువకుడి హత్య

**వినుకొండ, అక్టోబర్ 6:**
వినుకొండ మండలం ఏనుగుపాలెం గ్రామం లో దారుణం జరిగింది. గ్రామానికి చెందిన ఓ యువకుడు సమీపంలోని పొలాల్లో హత్యకు గురయ్యాడు. అతని మెడపై గాయాలు ఉన్నట్లు గ్రామస్థులు గుర్తించారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మరిన్ని వివరాలు పూర్తిగా తెలియాల్సి ఉంది.

## వార్తల్లో ఇకపై దళితులు అనే పదాన్ని వాడకూడదు

**ఢిల్లీ, అక్టోబర్ 6:**
ప్రసార మాధ్యమాల వార్తల్లో ఇకపై దళితులు అనే పదాన్ని వాడకూడదని కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ మీడియా, ప్రసార మాధ్యమాలకు ఆదేశాలు జారీ చేసింది. దళితులు అనే పదానికి బదులుగా షెడ్యూల్డ్ క్యాస్ట్ అనే పదాన్ని వాడాలని సూచించింది. బాంబే హైకోర్టు సూచనలు రాష్ట్రపతి ఆదేశాల మేరకు అన్ని భాషల్లో దళితులకు బదులుగా రాజ్యాంగబద్ధమైన షెడ్యూల్డ్ క్యాస్ట్ అనే పదాన్ని వాడాలని కోరుతున్నాం అని కేంద్రం సూచించింది.

## ఘనంగా గ్రామాల్లో నందెమ్మ ఉత్సవాలు

**ఎల్ఎన్ పేట, అక్టోబర్ 6:**
లక్ష్మీ నర్సు పేట మండలంలోని గ్రామాల్లో నందెమ్మ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం భక్తి శ్రద్ధలతో భక్తులు గౌరీ పౌర్ణమి పూజలు నిర్వహించారు. గ్రామాల్లో పార్వతీ పరమేశ్వరులు సమేతంగా నందెమ్మ ను ఊరేగింపు గా తీసుకువెళ్ళి మండపాల వద్ద ప్రతిష్టించారు.గ్రామీణ ప్రాంతాల్లో నందెమ్మ (నందీశ్వరుడు) మండపాల వద్ద ఏర్పాటుచేసి నంది విగ్రహం,గౌరీదేవికి భక్తులు పూజలు చేయడం వలన పరమేశ్వరుని అనుగ్రహం లభిస్తుందని భక్తులు విశ్వాసం. జానపద రూపం గౌరీదేవి గీతాలు మహిళా ఆలపిస్తున్నారు. లక్ష్మీ నర్సు పేట, దబ్బపాడు, రావిచంద్రి కొమ్మ వలస గ్రామాల్లో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.




అమ్మవారిని ఊరేగిస్తున్న భక్తులు

# సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్‌పై అవగాహన

**దుకాణాలను పరిశీలించిన శాసనసభ్యులు రామకృష్ణారెడ్డి ..**

**రావులపాలెం, అక్టోబర్ 6:**
వాణిజ్యశాఖ అధికారులతో కలిసి పలు దుకాణాలను పరిశీలించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లిమిల్లి కేంద్రప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ గురించి సోమవారం నాడు రావులపాలెంలో నిర్వహించిన సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్' కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు, జీఎస్టీ 2.0 ప్రచార అభియాన్ కమిటీ రాష్ట్ర కో – కన్వీనర్ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. వాణిజ్యశాఖ అధికారులు, బీజేపీ నాయకులతో కలిసి ఆయన రిలయన్స్ సూపర్ మార్కెట్, యమహా బైక్ షోరూం, శ్రీ వెంకటసాయి హోమ్ నీడ్స్ తదితర దుకాణాలను సందర్శించి జీఎస్టీ 2.0 అమలుతో ప్రజలకు కలుగుతున్న లాభాలపై యజమానులు, వినియోగదారులతో సంభాషించారు. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ జీఎస్టీ 2.0 అమలుతో పలు ఉత్పత్తులపై పన్నులు తగ్గడంతో ప్రజలకు గణనీయమైన లాభం కలుగుతోందన్నారు. పన్ను స్లాబులు ఐదు నుంచి రెండు (5%, 18%)కి కుదించడంతో నిత్యావసరాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, ద్విచక్ర వాహనాలు, వ్యవసాయ యంత్రాలు వంటి వాటి ధరలు తగ్గాయని వివరించారు. 28 శాతం పన్ను స్లాబు పూర్తిగా రద్దు కావడం వినియోగదారులకు పెద్ద ఊరటనిచ్చిందన్నారు.

పాలు, పాల ఉత్పత్తులు, మందులు, ట్రాక్టర్లు, టెలివిజన్ సెట్‌లు, చిన్న కార్లు వంటి పలు వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయని అధికారులు వివరించారని తెలిపారు. ఉదాహరణకు ట్రాక్టర్ల ధరలు రూ.16,500 వరకు, టెలివిజన్ సెట్‌ల ధరలు రూ.3,500–15,000 వరకు తగ్గాయని, చిన్న కార్లపై సుమారు రూ.70 వేల వరకు తగ్గింపు నమోదైందన్నారు. సెలూన్లు, బ్యూటీ పార్లర్లు, స్పాలపై పన్ను 18% నుండి 5%కి తగ్గడంతో మధ్యతరగతి కుటుంబాలు సంవత్సరానికి సుమారు రూ.8,500 వరకు ఆదా చేసుకుంటున్నాయని పేర్కొన్నారు.జీఎస్టీ 2.0 వల్ల రాష్ట్రానికి రూ.8 వేల కోట్లు ఆదాయం తగ్గినా, ప్రజలకు లభించే ప్రయోజనం మరింత గొప్పది. పేద, మధ్యతరగతి వర్గాల భారం తగ్గించడం ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో అవగాహన పెంచేందుకు వేలాదిగా సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జీఎస్టీ 2.0 అంటే సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ అని ఆయన వ్యాఖ్యానించారు. స్వదేశీ ఉత్పత్తుల వినియోగం పెరిగితే దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని ఎమ్మెల్యే నల్లమిల్లి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ,రాష్ట్ర బీజేపీ నాయకులు తమనంపూడి రామకృష్ణారెడ్డి. పాలూరి సత్యానందం.ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోనుగుపాటి శ్రీనివాస్. బీజేపీ కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్ గంద్రోతు వీరగోవిందరావు.బీజేపీ మహిళా మోర్చా జిల్లా మాజీ అధ్యక్షురాలు నందం శ్రీలక్ష్మి. జిల్లా కార్యదర్శి నడింపల్లి సుబ్బరాజు. జిల్లా కార్యవర్గసభ్యులు నల్లా శ్రీరామ్ ప్రసాద్. రావులపాలెం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పోతంశెట్టి కనికిరెడ్డి, కార్యదర్శి మల్లవరపు సూరిబాబు,మాజీ అధ్యక్షుడు కర్రి సుబ్బారెడ్డి.బీజేపీ రావులపాలెం మండల అధ్యక్షులు కొవ్వూరి వెంకటకృష్ణారెడ్డి.మండల ప్రధానకార్యదర్శి మంచిగంటి కృష్ణ,కొత్తపేట మండల అధ్యక్షులు సంపతి కనకేశ్వరావు.ఓబీసీ మోర్చా నాయకులు గూడవల్లి రాంబాబు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# టమోటా రైతులకు అండగా ఉంటాం

**మంత్రి అచ్చెన్నాయుడు..**

**అమరావతి, అక్టోబర్ 6:**
రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు టమోటా ధరలపై రైతులకు భరోసా ఇచ్చారు. ఏవైనా ఇబ్బందులు తలెత్తినపుడు, రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు. ఆదివారం రాప్తాడు మార్కెట్‌లో టమోటా ధరలు గరిష్టం రూ.18, కనిష్టం రూ.9, మోడల్ ధర రూ.12గా ఉన్నాయి. 30%–%40 మెట్రిక్ టన్నుల సరుకు పత్తికొండ మార్కెట్‌కు వస్తుందని, దసరా సెలవుల కారణంగా 10 టన్నులు అదనంగా చేరినట్లు, రోడ్లపై 2వ గ్రేడ్ క్వాలిటీ టమాటాలు వేసి గందరగోళం సృష్టించబడినట్లు మంత్రి వివరించారు. ఇప్పటివరకు 10 మెట్రిక్ టన్నుల టమోటాలను వివిధ రైతు బజార్లకు పంపించామని, ఈ రోజు పత్తికొండ మార్కెట్ నుంచి 10 మెట్రిక్ టన్నులు చిత్తూరు ప్రాసెసింగ్ యూనిట్‌కు, 15 మెట్రిక్ టన్నులు రైతు బజార్లకు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రకు సరుకు వర్షాల కారణంగా తగ్గిన నేపథ్యంలో, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల టమాటా అమ్మకాలు మందగించాయని మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు. ప్రస్తుతం టమాటాలకు ట్రెండింగ్ ధర బట్టి రైతులకు మంచి ధర లభిస్తోంది. ఏవైనా ఇబ్బందులు తలెత్తితే ప్రభుత్వం అన్ని విధాలుగా రైతులను ఆదుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు.



# గృహిణి అని గర్వంగా చెప్పండి... అమితాబచన్



బాలీవుడ్ షహెన్‌షా అమితాబ్ బచ్చన్ మాటలంటే ఎంత స్పెషల్‌గా ఉంటాయో అందరికీ తెలిసిందే. తాజాగా కేబీసీ షోలో బిగ్‌బీ చెప్పిన మాటలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. ఓ కంటెస్టెంట్‌ని ఉద్దేశించి ఆయన.. చాలామంది మహిళలు 'నేను గృహిణిని' అని చిన్నగా అంటారు. కానీ ఇది చిన్న విషయం కాదు. గర్వంగా చెప్పండి! ఇంటి పనులు చూసుకోవడం, కుటుంబాన్ని కాపాడుకోవడం అంటే పెద్ద బాధ్యత' అని చెప్పడం అక్కడ ఉన్నవారినే కాదు, టీవీ ముందు చూసిన వాళ్లను కూడా ఇన్‌స్పైర్ చేసింది.ఇంకా ఆయన ఒక ఇంట్రెస్టింగ్ పాయింట్ షేర్ చేశారు. 'కోవిడ్ సమయంలో పురుషులు ఇంటి పనులు చేయాల్సి రావడం తో, గృహిణుల కష్టాలెంత కఠినమో అర్థమైంది' అన్నారు. బిగ్‌బీ చెప్పిన ఈ మాటలు వేదికపైనే చప్పట్ల వర్షం కురిపించాయి. నిజంగానే కదా.. మనం సాధారణంగా తీసుకునే 'ఇంటి పనులు' వెనుక అంత కష్టం, డెడికేషన్ ఉంటుందని ఆయన ఒక్క మాటలో చెప్పేశారు. అదే కాకుండా, ఇటీవల జరిగిన మహిళల క్రికెట్ వరల్డ్ కప్ మ్యాచ్‌లో భారత్ పాకిస్థాన్‌పై సాధించిన అద్భుత విజయాన్ని కూడా బిగ్‌బీ ప్రత్యేకంగా ప్రశంసించారు. 'భారతదేశానికి వీళ్లు అతిపెద్ద సంపద' అంటూ ట్వీట్ చేశారు. ఇలా ఎప్పటికప్పుడు పాజిటివ్‌గా మాట్లాడే అమితాబ్ బచ్చన్ కామెంట్స్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి.


# ది ప్యారడైజ్ ఇంటర్నేషనల్ మూవీ




బాలీవుడ్ యాక్టర్ రాఘవ్ జుయల్ ప్రకటన

న్యాచురల్ స్టార్ నాని 'ది ప్యారడైజ్' సినిమాతో బిజీగా ఉన్నాడు. దసరా హిట్ తర్వాత మళ్లీ దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో జతకట్టిన నాని ఈసారి భారీ స్థాయి ప్రాజెక్ట్ చేయనున్నాడు. సుధాకర్ చెరుకూరి ప్రొడక్షన్‌లో నిర్మితమవుతున్న ఈ సినిమా 1980ల నాటి బ్యాక్‌డ్రాప్‌లో సాగనుందని సమాచారం. ఇందులో కాగా ఇప్పటికే విడుదలైన లుక్స్ లో.. నాని ఈ మూవీలో ఓ కొత్త తరహా మాస్ రోల్‌లో కన్పించనున్నాడు అని స్పష్టంగా అర్ధమవుతుంది. ఇక ఈ సినిమాలో బాలీవుడ్ యాక్టర్ రాఘవ్ జుయల్ విలన్‌గా నటిస్తున్నారు. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి ఆయన చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ది ప్యారడైజ్ ఒక ఇంటర్నేషనల్ స్టాండర్డ్ మూవీ అవుతుంది. తెలుగు సినిమాను గ్లోబల్ లెవెల్‌కి తీసుకెళ్లే స్కోప్ ఈ ప్రాజెక్ట్‌కి ఉందని రాఘవ్ అన్నారు. అంతేకాదు, తన పాత్రకు న్యాయం చేయడానికి తెలుగు నేర్చుకుంటూ, సొంతంగా డబ్బింగ్ చెప్పేందుకు కూడా సిద్ధమవుతున్నట్టు తెలిపారు. ఆయన డెడికేషన్ చూసి ఫ్యాన్స్ ఆశ్చర్యపోతున్నారు. మరోవైపు నాని-శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌కి దసరా తర్వాత మరోసారి బ్లాక్‌బస్టర్ హిట్టు ఖాయమని సినీ వర్గాలు చెబుతున్నాయి. అయితే 'ది ప్యారడైజ్'లో హీరోయిన్‌గా ఎవరు నటించబోతున్నారు అన్నది ఇంకా క్లారిటీ రాలేదు.

# చాలాకాలం తర్వాత మళ్లీ తెరమీదకు సమంత



స్టార్ హీరోయిన్ సమంత చాలా రోజుల తర్వాత మళ్లీ సిల్వర్ స్క్రీన్‌కి రాబోతున్నారు. హెల్త్ ప్రాబ్లం కారణంగా సినిమాలకు కొంత బ్రేక్ ఇచ్చిన సమంత తర్వాత ప్రొడ్యూసర్ గా ఎంట్రీ ఇచ్చి తన ప్రొడక్షన్ హౌస్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' పేరిట 'శుభం' మూవీతో నిర్మాతగా తన అడుగులు పెట్టి మొదటి చిత్రం తోనే హిట్ అందుకుంది. ఇప్పుడు మరో ప్రాజెక్ట్ 'మా ఇంటి బంగారం'తో ఫ్యాన్స్ ముందుకు రాబోతుంది. గతేడాది ఈ మూవీ నుండి విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ వీడియోలో సమంత గన్, మెడలో తాళి బొట్టు, రక్తంతో నిండిన ముఖంతో ఫుల్ డ్రామా లుక్‌లో కనిపించారు. ఈ లుక్ చూసిన ఫ్యాన్స్ ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందని ఎదురు చూసే పరిస్థితి నెలకొంది. ఆ అప్‌డేట్ కోసం సోషల్ మీడియా ఫ్యాన్స్ చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. ఇక ఇప్పుడు ఈ నెలలోనే 'మా ఇంటి బంగారం' షూటింగ్ ప్రారంభం అవుతుంది అంటూ సమంత స్వయంగా తెలిపారు. దీంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుష్. చాలా రోజుల తర్వాత సమంతను మళ్లీ స్క్రీన్‌లో చూడబోతున్నాం అంటూ మురిసి పోతున్నారు. సోషల్ మీడియాలో ఇప్పటికే ఈ వార్త ట్రెండ్ అవుతోంది.



# నాగశౌర్య బ్యాడ్‌బాయ్ టీజర్ విడుదల

నాగశౌర్య ప్రధానపాత్రలో నటిస్తోన్న చిత్రం 'బ్యాడ్ బాయ్ కార్తీక్' రామ్ దేశినా (రమేశ్) దర్శకత్వం వహిస్తున్నారు. విధి కథానాయిక. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. యూత్‌ఫుల్, యాక్షన్ ఎంటర్‌టైనర్ కథతో దీనిని తెరకెక్కించినట్లు టీజర్ ఆధారంగా అర్థమవుతోంది. నటి పూర్ణ సీరియస్ లుక్‌లో కనిపించగా.. సాయి కుమార్ పోలీస్ పాత్రలో తనశైలిలో డైలాగ్ చెప్పారు. ఛలో సినిమాతో సూపర్ హిట్ అందుకుని బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ వచ్చిన నాగశౌర్య కొంత కాలంగా సైలెంట్ అయ్యాడు. చివరిగా 2023 లో రంగబలి అనే సినిమాతో ఆడియెన్స్ ముందుకు వచ్చాడు. ఆ సినిమా కూడా యావరేజ్ టాక్ తెచ్చుకుంది. దాంతో సినిమాలకు లాంగ్ గ్యాప్ ఇచ్చేసాడు. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా నాగ శౌర్య 'బ్యాడ్ బాయ్ కార్తీక్' అనే యాక్షన్-ప్యాక్డ్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకులని అలరించటానికి వస్తున్నాడు. నూతన దర్శకుడు రామ్ దేశిన దర్శకత్వం వహించిన ఈ సినిమాను ఎప్పుడో ప్రకటించాడు శౌర్య. ఎప్పటినుండో సెట్స్ పై ఉన్న ఈ సినిమా టీజర్ ను ఈ రోజు రిలీజ్ చేసారు మేకర్స్. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటె÷-టంల్గ÷నర్ గా బ్యాడ్ బాయ్ కార్తీక్ టీజర్ ను రిలీజ్ చేసారు. భార్గ్ ÷ట్స్, రొటీన్ డైలాగ్స్ తో నింపేసారు. ఇక చివర్లో వెన్నెల కిషోర్ తో ఏదో కామెడీ అని ట్రై చేసారు. ఓవరాల్ గా చూస్తే బ్యాడ్ బాయ్ కార్తీక్ ఒక రొటీన్ కమర్షియల్ టీజర్ లానే అనిపిస్తోంది. ఈ సినిమాలో సీనియర్ నటుడు సముద్రఖని, సీనియర్ నరేష్, సాయికుమార్, మరియు శ్రీదేవి విజయ్‌కుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి రసూల్ ఎల్లోర్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా తమిల్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ హారిస్ జయరాజ్ సంగీతం అందిస్తున్నారు. నాగ శౌర్య కు జోడిగా విధి హీరోయిన్ గా నటిస్తుండగా వైష్ణవి ఫిలింస్ పతాకంపై శ్రీనివాసరావు చింతలపూడి ఈ చిత్రాన్ని నిర్మించారు.

# ఏ ఎన్ఆర్ పాత్ర నా అదృష్టం

'మహానటి' సినిమాలో పాత్రను తప్పించుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేసినట్లు నటుడు నాగచైతన్య తెలిపారు. జీ5లో ప్రసారమయ్యే 'జయమ్ము నిశ్చయమ్మురా' కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరయ్యారు. తన కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అలాగే, ప్రతి ఒక్కరి జీవితంలో ఒడుదొడుకులు ఉంటాయని, వాటి నుంచి పాఠం నేర్చుకొని పాజిటివ్‌గా ఆలోచిస్తూ ముందుకు వెళ్తే జీవితం ఆనందంగా ఉంటుందన్నారు. మహానటి' సినిమా గురించి ఆయన గుర్తుచేసుకుంటూ.. 'నాగ్ అశ్విన్ నాకు 'మహానటి'లో తాతయ్య పాత్ర (ఏఎన్ఆర్) చేయాలని చెప్పగానే తప్పించుకోవడానికి చాలా ప్రయత్నం చేశా. ఎందుకంటే ఆయన లాగా నటించడం మరొకరికి సాధ్యం కాదు. 'నేను ఏఎన్నార్‌లా చేయడం ఏంటి?. నా వల్ల కాదు. అది అసాధ్యం. మర్చిపోండి' అని నాగ్ అశ్విన్‌తో చెప్పాను. పైగా ఆ సమయంలో 'సవ్యసాచి' షూటింగ్ చేస్తున్నా. గడ్డంతో డిఫరెంట్ లుక్‌లో ఉన్నా. ఆ సినిమాలో ఏఎన్నార్ పాత్రకు ఈ లుక్ సరిపోదని కారణం చెప్పి తప్పించుకోవాలనుకున్నా. గడ్డం తీయలేనని పంపించేశా. మళ్లీ నెలన్నర తర్వాత నాగ్ అశ్విన్ నా దగ్గరకు వచ్చాడు. 'వీఎఫ్‌ఎక్స్‌లో గడ్డం తీసేస్తాను. ఈ క్యారెక్టర్‌లో నువ్వు మాత్రమే నటించాలి' అని పట్టుబట్టాడు. దీంతో ఓకే చెప్పానన్నారు. తర్వాత ఆలోచిస్తే ఒక విషయం అర్థమైంది. ఒకవేళ నేను చేయకపోతే వేరే నటుడు ఆ పాత్రలో చేస్తాడు. తాతయ్యగా వేరే వాళ్లు చేయడమంటే నా మనసు అంగీకరించదు. నాకు ఆఫర్ వచ్చాక.. నేనుండగా ఆ పాత్ర మరొకరు చేయడం ఏంటి? అనిపించింది. ఎవరేమనుకున్నా చేయాలి అని నిర్ణయించుకున్నా. ఆయనలాగా నేను నటించడం నాకు దక్కిన అదృష్టమని భావించాను. ఆయనపై నా ప్రేమను చూపించడానికి నాకు దక్కిన అవకాశమని అంగీకరించానని నాగచైతన్య చెప్పారు.



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD .. PRGI No- APTEL/25/A2739, Cell- 9963496956, 7382712780.